జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 22, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు చేతుల మీదుగా మంగళగిరి టిడిపి అభ్యర్థిగా బీఫామ్ అందుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.

## ఆస్తి ఇవ్వమంటే..
# అప్పులిచ్చిన జగనన్న

- ఆస్తి కాదు.. అప్పు ఇచ్చిన జగనన్న!
- షర్మిలకు 86 కోట్లు అప్పు ఇచ్చిన జగనన్న
- వదిన భారతీరెడ్డి దగ్గర 76 లక్షల అప్పు
- షర్మిలకు ఆస్తుల కంటే అప్పులే ఎక్కువట
- అంటే జగనన్న ఆస్తులు చెల్లికి పంచలేదా?
- అప్పులే ఆస్తులు పంచారా?
- షర్మిల నామినేషన్‌పై సోషల్‌మీడియాలో చర్చ



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆయన అఖిలాంధ్ర మహిళలకు అన్న. అక్కాచెల్లెమ్మలకు చేతికి ఎముక లేకుండా సర్కారు సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుతున్నారు. అలాంటి సొంత చెల్లెమ్మకు ఆస్తి ఇంకా ఏ స్థాయిలో పంచి ఉండాలి? చేతికిఎముకలేదన్న ప్రచారం ఉన్న జగనన్న, సొంత చెల్లి షర్మిలకు వందలకోట్లు పంచి ఉండాలి కదా? కానీ.. జగనన్న చెల్లి షర్మిల తాజా అఫిడవిట్ చూస్తే, అన్నయ్య సొంత చెల్లెమ్మ షర్మిలకు చేయిచ్చారా? ఆస్తి పంచాల్సిన జగన్ అన్నయ్య, అప్పులిచ్చాడా? అదేంటి? ఆస్తులు పంచమంటే అప్పులిచ్చారనుకుంటున్నారా? అవును. నిజం. ఇది స్వయంగా జగనన్న చెల్లి షర్మిల, తన అఫిడవిట్‌లో పేర్కొన్న పచ్చి నిజాలు. ఇప్పుడు ఇది సోషల్‌మీడియాలో చర్చగా మారింది.

ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి కడప ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దానితో ఆమె ఆస్తులు-అప్పులేమిటో బయటపడ్డాయి. ఇప్పటివరకూ ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో, ఆమె ఆస్తులెంతో ఎవరికీ తెలిసేది కాదు. కానీ ఎన్నికల్లో ఆస్తులు-అప్పులపై అఫిడవిట్ ఇవ్వడం తప్పనిసరి కావడంతో, షర్మిల ఆస్తుల వ్యవహారం వెలుగుచూసింది.

ఆ ప్రకారంగా ఆమె.. తన సొంత జగనన్న దగ్గర 82 కోట్ల 58 లక్షల 15 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నారట. తన వదిన భారతీరెడ్డి దగ్గర కూడా 19 లక్షల 56 వేలు అప్పు చేశారట. ఇది చూసిన నెటిజన్లు, సోషల్‌మీడియాలో రకరకాల కామెంట్లు పెడుతున్నారు. "అన్నయ్య చెల్లెమ్మకు ఇంకా ఆస్తి ఇచ్చారేమోననుకున్నాం. కానీ తరతరాలు కూడా తీర్చలేనంత అప్పు ఇచ్చారని తెలుసుకుని ఆశ్చర్యపోయామ"న్న కామెంటు పెడుతున్నారు.

మరికొందరు 'ఏ అన్నయినా చెల్లికి ఆస్తులు పంచుతారు. ఈ జగనన్న ఏంటి అప్పులిచ్చారు' అని ఆశ్చర్యపోతున్నారు. ఇంకొందరు మాత్రం 'ఇంతకూ జగనన్న ఇచ్చింది ఆస్తులా ఆ పేరుతో అప్పులా? అప్పులే ఆస్తులుగా చూపించారా?' అని శరపరంపరగా సందేహాలు కురిపిస్తున్నారు.

ఏదేమైనా.. షర్మిల నామినేషన్‌తో జగనన్న తన చెల్లి ఆస్తులు కాకుండా.. అప్పులిచ్చారన్న విషయంతోపాటు... ఆస్తులు ఇవ్వకుండా మోసం

మిగతా..2లో

## ప్రజలు గెలవాలి...
# రాష్ట్రం నిలవాలి

- రాష్ట్రానికి ఏం చేసాడో చెప్పుకోలేకే జగన్ డ్రామాలు
- పెన్షన్ కుట్రలు, గులకరాయి డ్రామాలను ప్రజలు ఛీ కొట్టారు
- బీఫాం తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచిరావాలి
- ప్రచారానికి 20 రోజులే ఉంది... ఈ సమయం మీకు ఎంతో కీలకం
- రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం... సంకల్పంతో ముందుకెళ్లండి
- 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి
- ప్రజాగళానికి వస్తున్న స్పందన జగన్ పతనాన్ని చాటిచెప్తోంది
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఫాంలు అందించిన చంద్రబాబు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన అధినేత



అమరావతి,మహానాడు:

రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఆదివారం బీఫాంలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి అభ్యర్థులకు బీఫాంలు తన చేతుల మీదుగా అందజేశారు.

అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."బీఫాంలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులు ఎంపిక

మిగతా..2లో



ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటుకు చర్యలు చేపట్టాలి
వర్ల రామయ్య
తరువాయి 5లో

ఉత్తరాంధ్ర వినాశకారి జగన్ రెడ్డి
కొమ్మారెడ్డి పట్టాభిరామ్
తరువాయి 3లో

ఉద్యోగుల ఓట్లపై వైసీపీ కుట్ర
తరువాయి 3లో

ఎన్డీఏకు చిరంజీవి మద్దతు
తరువాయి 6లో

ప్రజల ఆస్తులను లాక్కోవడానికి జగన్ పన్నాగం
తరువాయి 8లో

## సుస్థిరమైన పాలనకు
# మోదీ గ్యారంటీ

- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో
- సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

బీజేపీ తెలుగు మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్రమంత్రి, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత 70 ఏళ్లలో దేశవ్యాప్తంగా చేసిన అన్యాయాలు, అక్రమాలను, అవినీతి, బంధుప్రీతిని సరిదిద్దుతున్నాం. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి 'మోదీ గ్యారంటీ'తో ముందుకెళుతున్నామని వివరించారు. మూడు దశాబ్దాల తర్వాత దేశానికి ఓ సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందించామని...ఇది మోదీ గ్యారంటీ అని తెలిపారు. ఉగ్రవాద దాడులు తగ్గిపో యాయి... నక్సల్స్ భరతం పడుతున్నాం.

అవినీతి పరులు జైళ్లలోకి పోయారు.. ప్రపంచ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం.. రేపు మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. .దేశంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో భారత్‌ను మళ్లీ విశ్వగురువును చేయడం మోదీ లక్ష్యమని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు.

మిగతా..2లో



## ఆస్తిలో వాటా ఆడబిడ్డ హక్కు..
# ఆ బిల్డప్ ఎందుకు?

- కొసరు ఇచ్చి అప్పు ఇచ్చినట్లు చూపిస్తారు
- బాధ్యత లేని అన్నలు చాలామందే ఉన్నారు
- జగన్ అప్పుపై పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి వ్యాఖ్యలు
- వివేకాపై వైసీపీ వికృత చర్యలపై మండిపాటు
- ప్రాణాలు అడ్డుపెట్టి పోరాడుతున్నామని వెల్లడి
- కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం

కర్నూల్ జిల్లా, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్.షర్మిలారెడ్డి కర్నూలు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రచారంలో

మిగతా..2లో

# మహా కనికట్టు..

- గాయంపై.. గందరగోళం!
- పెరుగుతున్న జగనన్న తల పట్టీ సైజు
- చిన్న పట్టీ నుంచి పెద్ద పట్టీ వేసుకున్న వైనం
- వెల్లంపల్లి కంటిపైనా 'పెద్ద' పట్టీ
- పోలింగ్ నాటికి ఇంకా పెరిగే అవకాశం?
- అదే మాట చెప్పిన రఘురామకృష్ణంరాజు
- పెరుగుతున్న పట్టీ సైజుపై అభిమానుల ఆందోళన



గాయం... ఘోరం.. అది హత్యాయత్నానికి దారితీసిన చిన్నగా కనిపించే 'పెద్ద' గాయం.. లక్షలాదిమంది అక్కాచెల్లెమ్మలు.. అవ్వాతాతలు.. మేనల్లుళ్లు గుండెలో గుడికట్టుకుని కొలిచే 'సంక్షేమ దేవుడు' జగనన్నకు, తృటిలో తప్పిన ప్రమాదమది. ఇప్పుడు అందరి ఆందోళన ఒకటే. శివుని నుదుటన తలపై విబూది మాదిరిగా ఇంకెంత కాలం ఉంటుంది? జగనన్న తలకు కట్టిన పట్టీ సైజు రోజురోజుకూ ఎందుకు పెరుగుతోంది? ఎవరికైనా తగిలిన దెబ్బ రోజురోజుకూ తగ్గుతుంటుంది. కానీ జగనన్న తలకు తగిలిన గాయంపై వేసిన పట్టీ రోజురోజుకూ రివర్స్‌లో ఎందుకు పెరుగుతోంది? జమిలిగా తగిలిన ఆ రాయిదెబ్బతో వేసిన అరచేతిమందంసైజు పట్టీకట్టు, వెల్లంపల్లి తలపై ఇంకెంత కాలం ఉంటుంది? పోలింగ్‌తో పోతుందా?.. ఇదీ ఇప్పుడు జగనన్న అభిమానుల ఆందోళన.

మిగతా..2లో

- అనపర్తి టీడీపీ అభ్యర్థికి కాషాయం కండువా?
- దెందులూరు మళ్లీ చింతమనేనికే
- ప్రభాకర్‌కు బీ ఫారంతో ఓ అనపర్తి బీజేపీ సీటు నల్లమిల్లి ఖరారు
- పురందేశ్వరి కోసం ఇదో త్యాగం
- రఘురామకృష్ణంరాజు తమ పార్టీ కాదన్న పురందేశ్వరి
- మరి అనపర్తి అభ్యర్థి బీజేపీ నాయకుడా?
- వరప్రసాద్‌కు అప్పటికప్పుడే తిరుపతి ఎంపీ సీటు
- కస్సుమంటున్న కమలదళం
- పార్టీలో లేని మాధవీలతకు హైదరాబాద్ ఎంపీ సీటు
- తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బీజేపీ టికెట్లు

# బీజేపీ.. భలే భలే!

బీజేపీ అంటే సిద్ధాంతాల మడి కట్టుకున్న పార్టీ. ఒక్క ఓటు కొనుగోలు చేసే అవకాశం ఉన్నప్పటికీ సిద్ధాంతానికి కట్టుబడి, దానిని వాడుకోకుండా ప్రభుత్వాన్నే తృణప్రాయంగా వదిలేసుకున్న పార్టీ. ఇదంతా ఒకప్పుడు.

మిగతా..2లో



# మా కడుపు కొట్టే వారిని సుజనా నియంత్రించాలి

- నాయి బ్రాహ్మల డిమాండ్
- మా మద్దతు సుజనాకే

విజయవాడ, మహానాడు:

ఆదివారం సాయంత్రం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో పలువురు నాయి బ్రాహ్మణ నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు మాట్లాడుతూ స్పా సెంటర్లు వెలిసి మా పొట్టను కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణేతరులు స్పా సెంటర్లో అసాంఘిక కార్యకలాపాలు జరపటం తమకు చెడ్డ పేరు వస్తుందన్నారు స్పా సెంటర్స్‌లో సెలూన్‌కి అవకాశం



ఇవ్వకుండా ప్రభుత్వం ఒక జీవో తీసుకురావాలన్నారు. ఈ జీవో సాధన పశ్చిమ

మిగతా..2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 22, ఏప్రిల్ 2024



## మా కడుపు కొట్టే వారిని సుజనా నియంత్రించాలి

(మొదటిపేజీ తరువాయి..)
నియోజకవర్గం అభ్యర్థి సుజనా చౌదరి ద్వారానే సాధ్యమవుతుందని తాము నమ్ముతున్నామని అందుకే సుజనాకే మద్దతు ఇవ్వాలని తమ సంఘం తీర్మానించిందని రామారావు తెలియజేశారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న తమ ఓట్లు మొత్తం గంపగుత్తంగ సుజనకి వేయాలని నిర్ణయించుకున్నామని ఈ మేరకు ఒక సందేశాన్ని తమ కులం వారందరికీ తెలియపరిచామన్నారు. తమ వారికి అన్ని దేవాలయాల్లో బోర్డ్ మెంబర్స్ గా అవకాశం కల్పించాలని అన్నారు. సమావేశంలో ఉప్పుడి రాము, శ్రీను, పెద్దపూడి హేమంత్ పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని బి.జె.పి. అధికార ప్రతినిధి ఆర్. డి.. విల్సన్ సమన్వయం చేశారు.

## బీజేపీ..భలే భలే!

(మార్తి సుబ్రహ్మణ్యం)

(మొదటిపేజీ తరువాయి..)
అంటే వాజపేయి-అద్వానీ కాలం నాటి కమలంం అన్నమాట! కానీ నేటి కమలం రూపురేఖలు మారిపోయాయి. గెలుపే ముఖ్యం. అధికారమే లక్ష్యం. సిద్ధాంతాల రాద్ధాంతాల సంగతి తర్వాత! అసలు పార్టీలో లేకపోయినా సీటు ఇచ్చేంత 'పరిణామ క్రమాని'కి ఎదిగిన సైద్ధాంతిక పార్టీ. అది ఆంధ్రాలో అయినా, తెలంగాణలో అయినా సరే. మరి సిద్ధాంతాల మడిబట్ట ఏమైంది? ఆదర్శ ప్రవచనాలు ఏమయ్యాయి?.. ఇదీ ఇప్పుడు కమలనాధుల అంతర్మథనం.

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన రామకృష్ణారెడ్డి ఇప్పుడు బీజేపీ అభ్యర్థి. నిజమా? అవును. నిఝంగా నిజం! అదేంటి? టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన రామకృష్ణారెడ్డికి బీజేపీ సీటు ఎలా ఇస్తున్నారు? అసలు ఆయనకు పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడా లేదు కదా? మొన్నామధ్య రఘురామకృష్ణంరాజుకు నర్సాపురం ఎంపీ సీటు ఎందుకివ్వలేదని అడిగితే... ఆయన పార్టీలో లేరుకదా అన్నది బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మీడియాకు ఇచ్చిన జవాబు.

సీన్ కట్ చేస్తే.. ఇప్పుడు రాజమండ్రి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఆ పార్లమెంటు పరిధిలోని అనపర్తి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చాలారోజుల క్రితమే ఖరారయ్యారు. రాజమండ్రి ఎంపీ పరిధిలో అనపర్తి కీలక ం. అక్కడ మెజారిటీ వస్తే, రాజమండ్రి ఎంపీ సీటు గెలిచినట్లే లెక్క. అలాంటి టీడీపీ అభ్యర్థి స్థానంలో బీజేపీ అభ్యర్థిని ప్రకటించారు. అక్కడ రెడ్ల ఆధిపత్యమే ఎక్కువ. కానీ బీజేపీ విచిత్రంగా రాజులకు అసెంబ్లీ సీటిచ్చింది. దానితో టీడీపీ అభ్యర్థి నల్లమిల్లి అడ్డం తిరిగారు. ఆయనకు మద్దతుగా అనపర్తి తమ్ముళ్లు రోడ్డెక్కారు. దానితో గందరగోళం.

అనపర్తి సీటు నల్లమిల్లికి ఇవ్వకపోతే రాజమండ్రి ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి గెలుపు అనుమానమే. మరేం చేయాలి? నల్లమిల్లినే బీజేపీలోకి తీసుకుని పార్టీ టికెట్ ఇస్తే సరిపోతుంది కదా? కానీ ఆయనకు బీజేపీలో ప్రాథమిక సభ్యత్వమే లేదు. మరెలా? అయినా సరే.. ఆయనను బీజేపీలో చేరమని కోరారు. ముందుసనేమిరా అన్న రామకృష్ణారెడ్డి తర్వాత మెత్తపడి, కాషాయధారి అయేందుకు ఒప్పుకున్నారట. ఆ రకంగా నల్లమిల్లి బీజేపీ అభ్యర్థి అవతారమెత్తనున్నారు. దెందులూరు బీ ఫారం చింతమనేని ప్రభాకర్‌కు ఇవ్వడంతో, నల్లమిల్లి అనపర్తి బీజేపీ అభ్యర్థి అవతారమెత్తడం ఖాయమయింది. మరి సిద్ధాంతాలు, నైతిక ప్రవచనాలు ఏమయ్యాయన్నది కమలనాధుల ప్రశ్న.

మరి ఈ సిద్ధాంతం నర్సాపురంలో రఘురామకృష్ణంరాజుకు ఎందుకు వర్తించదు? తమ పార్టీలో రాజు లేరన్న పార్టీ కీలక నేత, మరి నల్లమిల్లి దశాబ్దాల నుంచి పార్టీలో కొనసాగుతున్నారా? లేదు కదా?! మరి ఆయనకు ఏ అవసరాల ప్రాతిపదికన బీజేపీ సీటిస్తున్నారు? ఆ ప్రకారంగా నర్సాపురం ఎంపీ సీటు రఘురామ రాజుకు కూడా, నల్లమిల్లికి ఇచ్చినట్లే ఎందుకు సీటివ్వరు? ఇస్తే ఒక ఎంపీ సీటు బీజేపీకి వచ్చేది కదా? అన్నది బీజేపీ శ్రేణుల ప్రశ్న. అంటే పురందేశ్వరి విజయం కోసం పార్టీలో లేని నల్లమిల్లికి అనపర్తి ఇచ్చిన నాయకత్వం.. పార్టీ కోసం నర్సాపురం సీటును గెలిచే రఘురామకృష్ణంరాజుకు ఎందుకు ఇవ్వడం లేదన్నది బీజేపీ శ్రేణుల ప్రశ్న.

ఇక తిరుపతి ఎంపీ సీటును కూడా పార్టీకి చెందిన నేతకు కాకుండా, అప్పుడే చేరిన వైసీపీ నేత వరప్రసాద్‌కు ఎలా ఇస్తారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వరప్రసాద్ ఏమైనా ఏళ్ల తరబడి పార్టీలో పనిచేస్తున్నారా? ఆ సూత్రం రఘురామకృష్ణంరాజుకు ఎందుకు వర్తించదు? అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

అటు తెలంగాణలో కూడా ఇలాంటి సిద్ధాంతాల రాద్ధాంతాలే. పార్టీలో చేరని మాధవీలతకు, ఆగమేఘాలపై హైదరాబాద్ ఎంపీ సీటు ఇచ్చిన బీజేపీ నాయకత్వం... బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి నాలుగురోజుల ముందు వచ్చిన వారికి ఎంపీ సీటు ఎలా ఇచ్చారన్న ప్రశ్నలు పార్టీ శ్రేణుల నుంచి వినిపిస్తున్నాయి.

అంటే దీన్నిబట్టి.. పార్టీలో పనిచేసేవారికి స్థానం లేదన్న వాస్తవంతోపాటు.. పక్కపార్టీ వాళ్లకే తమ పార్టీలో ప్రాధాన్యం ఉంటుందన్నది స్పష్టమయిందని బీజేపీ నేతలు వాపోతున్నారు. ప్రధానంగా.. దేశంలో రెండుసార్లు అధికారంలో కొనసాగుతున్న జాతీయ పార్టీకి రెండు తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేసేందుకు సరైన నేత లేకనే, పక్క పార్టీల నుంచి అభ్యర్థులను నిలబెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నాగర్ కర్నూలు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి తనయుడితో పాటు.. బీఆర్ఎస్ నుంచి వచ్చిన సైదిరెడ్డికి నల్గొండ ఎంపి సీటు, జహీరాబాద్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి వివిపాటిల్, వరంగల్ ఎంపి సీటు ఆరూరి రమేష్ కు, మహబూబాబాద్ బీఆర్ఎస్ నేత సీతారాంనాయక్‌కు బీజేపీ ఎంపీ సీటు కేటాయించడంపై పార్టీలో అసంతృప్తి భగ్గుమంది. వీరంతా పార్లమెంటు ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత పార్టీలో చేరిన వారే కావడం విశేషం.

## సుస్థిరమైన పాలనకు మోదీ గ్యారంటీ

(మొదటిపేజీ తరువాయి..)

### న్యాయ పత్రం కాదు...అన్యాయ పత్రం

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా రెండు జాతీయ పార్టీలు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలు పరిశీలించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ న్యాయపత్రం పేరుతో జారీ చేసిన మేనిఫెస్టో పూర్తిగా రాహుల్‌గాంధీ అన్యాయ పత్రంగానే ప్రజలు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంకల్ప పత్రాన్ని మోదీ గ్యారంటీగా ప్రజలు విశ్వసిస్తున్నా రన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలకు పాల్పడుతూ విభజిత భారత్‌గా మార్చాలని కుట్రలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లింలీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందన్నారు. రాష్ట్రంలో హామీల పేరుతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని పిలుపునిచ్చారు.

## ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి

(మొదటిపేజీ తరువాయి..)
చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి. వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా




బయటకు వచ్చారు. వైసీపీ నుండి టీడీపీలోకి మంచి వాళ్లను మాత్రమే తీసుకుని నేను సీట్లు ఇచ్చా.

పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైను ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది...ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను. రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం...ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు...ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే...దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు.

జగన్ బస్సుయాత్రలో వాళ్లే కరెంట్ తీసేసుకున్నారు... చీకట్లో నేను దాడి చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఘటన జరిగిన కొద్ది క్షణాలకే ప్లకార్డులు పట్టుకుని వచ్చి ధర్నాలు చేశారు. రాయి విసిరిన వ్యక్తితో బోండా ఉమా ప్రమేయం ఉందని చెప్పించేలా కుట్రలు చేస్తున్నారు. పెన్షన్ల పంపిణీకి నిధుల్లేకుండా చేసి...వాలంటీర్లతో పంపిణీ చేయొద్దు నడంతో పెన్షన్లు ఆగిపోయాయని విష ప్రచారం చేశారు.

జగనే అందరినీ అంతం చేయడానికి ప్రయత్నిస్తూ...తనను అంతం చేయడానికి వస్తున్నారని ఎదుటివారిపై బురదజల్లు తున్నారు. అమరావతి, పోలవరం విధ్వంసం చేశాడు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడు. కేడర్‌తో ప్రతి అభ్యర్థి అను సంధానం కావాలి. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతి రేకత... మళ్లీ రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలకు తెలియజేయండి." అని చంద్రబాబు నాయుడు అన్నారు.

ఆస్తిలో వాటా ఆడబిడ్డ హక్కు..

## ఆ బిల్డప్ ఎందుకు?

(మొదటిపేజీ తరువాయి..)
ఆమె తన నామినేషన్ సందర్భంగా అఫిడవిట్‌లో చూపిన జగన్‌కు అప్పు అంశంపై క్లారిటీ ఇచ్చారు. నాకు జగన్ అప్పు ఇచ్చారు.. అది నేను అఫిడవిట్‌లో చేర్చాననే అంశంపై చెబుతున్నా. సమాజంలో నిజానికి చెల్లెలికి ఏ అన్న అయినా వాటా ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు..అన్నగా, మేనమామగా కూడా బాధ్యత ఉంది. తల్లి తర్వాత తల్లి స్థానంలో నిలబడేది మేనమామ...ఇది సహజంగా అందరూ పాటించే నియమం. కొందరు చెల్లెళ్లకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు..తామేదో చెల్లెళ్లకు గిఫ్ట్‌గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఇలాంటి వాళ్లు సమాజంలో ఎక్కువ మంది ఉన్నారు. ఒక్క కొసరు చెల్లెళ్లకు ఇచ్చి అది కూడా అప్పు ఇచ్చినట్లు చూపిస్తారు. ఇది వాస్తవం.. ఇది కుటుంబం మొత్తం తెలుసు...దేవుడికి తెలుసని వ్యాఖ్యానించారు.

### వివేకా పర్సనల్ లైఫ్‌ను తప్పుగా చూపిస్తున్నారు

వివేకా వ్యక్తిగత జీవితాన్ని తప్పుగా చూపిస్తున్నారు. ఇవి వికృత చర్యలు..దారుణం. ఆయన సుదీర్ఘ రాజకీయ నాయకుడు. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్సనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆయనను తప్పుగా చేసి చూపించడం సరి కాదు..వైసీపీ నేతలకు చెబుతున్నాం.. ఇది కరెక్ట్ కాదు...మీకు ఇది తగదని హితవుపలికారు. ప్రజా తీర్పులో అవకాశం ఉంది కాబట్టి అడుగుతున్నాం. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్యను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు. నిందితులకు శిక్ష పడి అంటే మేము రోడ్ల మీదకు వచ్చే వాళ్లం కాదు. సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. సీబీఐ హత్యను అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు చేయించారని చెప్పలేదు కదా? ఎవరు ఏమన్నా మేము ఆస్తుల కోసం, పదవుల కోసం కాదు న్యాయం కోసం నిలబడ్డామని తెలిపారు.

### మాకు, పిల్లలకు ఏమవుతుందో ఆలోచించలేదు

సునీత కుమిలిపోతోంది. వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపారు. హత్యను మభ్య పెట్టాలని చూస్తున్నారు. తెగించి న్యాయం కోసం నిలబడ్డాం. రేపు మాకైనా, మా పిల్లలకైనా ఏమవుతుందో తెలియదు. మొండిగా పోరాటం చేస్తున్నాం. నాకు చంద్రబాబుతో అవసరం లేదు. ఆయన స్పీచ్‌లు అవసరం లేదు. నేను వైఎస్ఆర్ బిడ్డను. వేరొకరి స్పీచ్ పట్టుకుని చదవాల్సిన అవసరం లేదు..ఆయనతో మాకు పనిలేదని వ్యాఖ్యానించారు.

## ఆస్తి ఇవ్వమంటే.. అప్పులిచ్చిన జగనన్న

(మొదటిపేజీ తరువాయి..)
చేశారన్న వైనం, సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.ఇప్పటివరకూ షర్మిలకు జగనన్న ఆస్తులు ఇవ్వకుండా మోసం చేశారని, ఆ ఆగ్రహంతోనే ఆమె తన అన్నపై తిరుగు బాటుకు తెరలేపారన్న భావన క్షేత్ర స్థాయిలో బలంగా ఉంది. ఈ అనుమానాలు నిజం చేస్తూ, ఆమె సమర్పించిన తాజా అపిడవిట్ షర్మిలకు మహిళలలో మరింత సానుభూతి పోగుచేశాయి.

తండ్రి మృతి తర్వాత చెల్లికి ఇవ్వాల్సిన ఆస్తులు పంచకుండా, తన అన్న కావాలనే తాత్సారం చేశారన్న ఆగ్రహం షర్మి లలో ఉంది. దీనిపై విజయమ్మ సమక్షంలో ఎన్నిసార్లు చర్చించినా అన్న బేఖాతరు చేయడంతో, షర్మిల ఆయనపై బాణం ఎక్కుపెట్టారన్నది పులివెందులలో వినిపించే మాట.

ఇదిలాఉండగా షర్మిలకు, సాక్షి మీడియాలో కూడా వాటా ఉందన్న భావన చాలామందికి ఉంది. ఒకదశలో షర్మిల సైతం ఈ విషయాన్ని మీడియా సమక్షంలో ధృవీకరించారు. అయితే తాజాగా సొంత మీడియాలోనే, షర్మిల-సునీతకు వ్యతిరేకంగా కథనాలు వస్తుండటంతో, ఆమెకు సాక్షి మీడియాలో వాటాలు లేవన్న అనుమానం వ్యక్తమవుతోంది.

## మహా కనికట్టు..

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ సీఎం జగనన్నను హత్య చేసేందుకు బెజవాడలో వడ్డెర కుర్రాళ్లు విసిరిన రాయి నుంచి, ఏసుప్రభువు దయవల్ల ఆయన బయటపడ్డారు. ఇడుపులపాయలో జగన్ చేసిన ప్రార్ధనలే దానికి కారణమన్నది నిర్వివాదం. నిజానికి ఆ ఫ్లోర్ వేసే రాయితో జగనన్న హత్య చేయాలన్నది, బెజవాడ వడ్డెర మైనర్ కుర్రాళ్ల పథకమని పోలీసుల వాదన. అయితే రాయి విసిరిన ఆ ఏకలవ్యులు మైనర్లా? మేజర్లా అన్నది ఇంకా తేలిచావడం లేదు. ఆధార్ కార్డు ప్రాతిపదిక అని ఒకరు.. ఆసుపత్రిలో పుట్టిన తేదీ సర్టిఫికెట్ ఆధారంగా అని ఇంకొకరు వాదులాడుకుంటున్నారు. అది వేరే కథ.

సరే జగనన్నను చిన్న రాయితో.. అన్ని మీటర్ల నుంచి హత్య చేయాలనుకున్న వడ్డెర కుర్రాడిని పోలీసులు అరెస్టు చేసి, జైల్లో పెట్టారు. మరో కుర్రాడిని దయతలచి వదిలిపెట్టారనుకోండి. అసలు అన్నయ్యను హత్య చేసేందుకు కుట్ర చేసిన ఆ రాయి ఏమైంది? పోలీసు పంచనామాలో ఆ రాయిని సీజ్ చేసినట్లు పేర్కొన్నారా? అదొక సందేహం.

సహజంగా ఏదైనా దాడి జరిగినా, హత్య జరిగినా, లేక హత్యాయత్నం జరిగినా దానికి కారణమైన వస్తువును, పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. దాని ఆధారంగా కేసు విచారిస్తుంటారు. అది కోడికత్తి కావచ్చు. లేదా గొడ్డలి కావచ్చు. గతంలో జగనన్న విపక్ష నేతగా ఉన్నప్పుడు, విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడికత్తి దాడి తెలిసిందే. కోడికత్తితో దాడి చేసి శ్రీనుతోపాటు, కోడికత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

వివేకాను హత్య చేసిన గొడ్డలిని కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే వివేకా.. ముందు గుండెపోటుతో.. తర్వాత రక్తపు విరేచనాలతో.. ఆ తర్వాత తనంతటతానే గొడ్డలితో నరుక్కుని, మళ్లీ పైకి లేచి రక్తంతో ఉన్న గదిని తానే తుడుచుకుని.. తన కుట్లు తానే వేసుకుని.. మళ్లీ ఏదో గుర్తుకొచ్చినట్లు లేఖ రాసి మళ్లీ చనిపోయారనుకోండి. ఆ



తర్వాత కదా అది హత్య అని తేలింది?! ఆ కథ వేరు. ఆ వ్యవహారం వేరనుకోండి.

అయితే కోడికత్తితో జగనన్న భుజానికి గాయమయితే, ఆయన ఇప్పుడు బెజవాడలో సర్కారు ఆసుపత్రికి కాకుండా.. ఫ్లైటెక్కి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. విచారణకు వెళ్లిన పోలీసులకు తాను సహకరించనని, ఏపీ పోలీసులను నమ్మేది లేదని జగనన్న నిర్మొహమాటంగా చెప్పారు. సరే.. ఆ కోడికత్తి గాయానికి చికిత్స చేసిన డాక్టరు రెడ్డిగారికి, తర్వాత సర్కారీ కొలువు ఇచ్చారనుకోండి. అది వేరే విషయం.

అయితే..ఇప్పుడు బెజవాడ సర్కారు ఆసుపత్రిలో కంటిపైన తగిలిన రాయికి, డజనుమంది డాక్టర్ల బృందంతో చికిత్స చేయించుకున్న జగనన్నకు.. అసలు ఏమైందో చెప్పే మెడికల్ రిపోర్టు, ఇప్పటివరకూ బయటపెట్టకపోవడమే వింత. నిజానికి అది రాయి విసిరితే తగిలిన దెబ్బనా? లేక గజమాలలోని ఇనుప తీగ గీసుకుని, తగిన దెబ్బనా అన్నది ఇప్పటిదాకా బయటపెట్టలేదు. అది తెలిస్తేగానీ జగన్ అభిమానులు శాంతించరు.

దాన్నలాపక్కనపెడితే.. రాయి దెబ్బ తగిలిన తర్వాత జగనన్న కంటిపై కనిపిస్తున్న పట్టి సైజు, రోజురోజుకూ పెరుగుతుండటం అన్నయ్య అభిమానులను ఆందోళన పరుస్తోంది. ఎమ్మెల్యే వెల్లంపల్లికి వేసిన అతి పెద్ద పట్టీ అయితే ఇంకా ఆందోళన కలిగిస్తోంది. దెబ్బతగిలిన వెంటనే ఆసుపత్రికి వెళ్లిన జగన్ కంటిపైన.. వై ఆకారంతో గీసుకున్న దృశ్యం ఫొటోలలో స్పష్టంగా కనిపించింది. చికిత్స తర్వాత



కొంచెం చిన్న సైజు పట్టి వేసుకున్నట్లు కనిపించింది. మళ్లీ తర్వాత జనంలోకి వెళుతున్న జగన్ నుదుటిపై, ఆ పట్టి సైజు ఇంకా పెరగడం ఇంకా ఆందోళనగా మారింది.

ఈ పట్టి సైజు పోలింగ్ నాటికి.. అరచేయి సైజు పెరిగే అవకాశాలుంటాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎంపి రఘురామకృష్ణంరాజు కూడా ఇదే చెబుతున్నారు. 'జగన్మోహన్‌రెడ్డి తలపై వేసిన పట్టీ పోలింగ్‌కు ముందురోజునాటికి అరచేయి సైజు దాటినా ఆశ్చర్యం లేదు. మరి మెడికల్ రిపోర్టులో డాక్టర్లు ఏం చెప్పారన్నది ఇంకా బయటకు రాలేదు. హత్య చేసేందుకు విసిరిన రాయి పోలీసుల స్వాధీనం ఉండి, దానిని కోర్టుకు సాక్ష్యంగా చూపారో లే దో తెలియదు. ఎందుకంటే ఆ రాయి విఠలాచార్య, కమలాకర కామేశ్వరరావు సినిమాల్లో కెమెరామెన్లు సృష్టించిన అద్భుతమైన రాయి. ముందు జగన్‌కు తగిలి, కిందపడి మళ్లీ పైకి తనంతట తానే పైకి లేచి, పక్కనే ఉన్న వెల్లంపల్లికి తగిలిన జంపింగ్ రాయి. అసలు ఆ రాయిని స్టేట్ మ్యూజియంలో భద్రపరచాల"ని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించడం ప్రస్తావనార్హం.



3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 22, ఏప్రిల్ 2024

# చిరంజీవి చెప్పినా మాకేమీ నష్టం లేదు

- చిరంజీవి ఎన్డీఏ వైపు ఉండటం మాకే మంచిది
- చిరంజీవి కాదు కదా ఇంక ఎంత మంది కూటమికి మద్దతు ఇచ్చినా మాకు నష్టం లేదు.
- పవన్ కళ్యాణ్ ఆలోచన,అవగాహనా లేని ఒక ఇమ్మెచ్యూర్డ్ పొలిటీషియన్
- సీఎం జగన్ మోహన్ రెడ్డి 25 వ తేదిన నామినేషన్ వేస్తారు
- పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,మహానాడు:**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు మేలు చేసే జగన్ కావాలో... నిత్యం మోసాలు,వెన్నుపోట్లు,అరాచకాలకు పాల్పడే చంద్రబాబు అండ్ కో కావాలో ప్రజలు తేల్చుకోవాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజలకు పిలుపు ఇచ్చారు. పెనమలూరు నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను మంత్రి జోగి రమేష్,పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి కొద్దిసేపు సమీక్షించిన అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

వైయస్సార్ సిపి ప్రభుత్వంలో సంక్షేమం-అభివృద్ధి ఫలాలు 80 శాతం ప్రజలకు చేరాయి. జగన్ ని ఒంటరిగా ఎదుర్కోలేక చంద్రబాబు కూటమిగా వస్తున్నాడు. అధికారం కోసమే పొత్తులతో టీడీపీతో కూటమిగా పార్టీలు జట్టు కట్టాయి.కూటమికి అజెండా లేదు. నానాజాతి సమితి అంతా కలిసి అధికారం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తుంది. పెనమలూరు నుంచి మా పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే టీడీపీలోకి ఫిరాయించారు. పెనమలూరులో మా పార్టీకి గతం కంటే ఎక్కువ మెజారిటీ వస్తుంది. మచిలీపట్నం పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో అన్ని స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**పవన్ కళ్యాణ్ ఇమ్మెచ్యూర్డ్ పొలిటీషియన్.**

పవన్ కళ్యాణ్ ఓపార్టీ అధినేత అనేది పక్కన పెడితే ఆయన జనసేన పార్టీని ఎందుకు పెట్టాడో తెలియదు.నాయకుడుగా ఆయన ఆలోచనల్లో ఎప్పుడూ స్పష్టత లేదు. బహుశా చంద్రబాబు కోసమే ఆయన పుట్టినట్లు...పెరిగినట్లుగా ఉన్నాడు. చంద్రబాబుకే అంకితమైనట్లుగా ఉన్నాడు.ఈ ఎన్నికలలో చంద్రబాబు పార్టీ అంతం కావడంతో పవన్ కళ్యాణ్ రాజకీయ అంకం కూడా ముగుస్తుందన్నట్లుగా ఉంది. ఎందుకంటే ఆయనకు ఏమీ తెలియదు

**చిరంజీవి కూటమి మద్దతు ప్రకటించడంతో ఏపి రాజకీయాలలో క్లారిటీ వచ్చింది**

చిరంజీవి కూటమికి ఓటు వేయమని చెప్తారంటూ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చిరంజీవి ఆ విధంగా చెప్పడం మాకు మరీ మంచిది. చిరంజీవే కాదు మొత్తం శక్తులన్నీ ఏకమయ్యాయి. దానికి ఒకరో,ఇద్దరో అదనంగా తోడైతే వారికి ఒరిగేదేమి లేదు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాజకీయతెరపై ఒక స్పష్టత ఉంది. జగన్ ఒక్కరూ ఒకవైపు ఉన్నారు. తోడేళ్ళు,హైనాలు, గుంట నక్కలు,ముళ్లపందులు అన్నీమరోవైపు ఉన్నాయి.

**వైయస్ జగన్ ఈనెల 25 వతేదీన నామినేషన్..**

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నియోజకవర్గాలలో ప్రచారం జరుగుతున్న తీరు,పార్టీ శ్రేణులు ఏ విధంగా పనిచేస్తున్నాయనే అంశాలపై సమీక్షలు చేస్తున్నాం. సమీక్షలలో పార్టీ పరిస్థితి చాలాబాగుంది. పార్టీ కార్యకర్తలు చాలా ఉత్సాహంగా ఉన్నారు.మే లో జరగనున్న ఎన్నికలలో వైయస్సార్ సిపి విజయం ఖాయం అయిందని తెలియచేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనెల 25 వతేదీన నామినేషన్ దాఖలు చేస్తారని వివరించారు.

# ఉద్యోగుల ఓట్లపై వైసీపీ కుట్ర

- పోస్టల్ బ్యాలెట్‌ను తగ్గించేందుకు వైసీపీ కుట్ర
- వైసీపీకి వ్యతిరేకంగా ఉద్యోగులు ఓట్లు వేస్తారని...
- ఎన్నికల కోడ్ వచ్చినా వైసీపీకి కొమ్ము కాస్తున్న అధికారులు పద్ధతి మార్చుకోవాలి
- ఉద్యోగులను అయోమయం చేస్తూ... ఫారం 12 లను తీసుకోని అధికారులపై చర్యలు తప్పవు
- టీడీపీ విజ్ఞప్తితో పోస్టల్ బ్యాలెట్ పై ఈసీ నూతన ఆదేశాలు
- ఫారం 12లను ఉద్యోగుల నుండి తీసుకోవాల్సిన బాధ్యత నియోజక వర్గాల్లో ఏఆర్వో, ఆర్వోలదే
- టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు

**మంగళగిరి,మహానాడు:**

వైసీపీకి గుణపాఠం చెప్పేందుకు ఉద్యోగస్తులు సిద్ధం అయ్యారని తెలిసే పోస్టల్ బ్యాలెట్ పై కుట్రలకు తెరలేపారని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా జగన్ ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు. టీడీపీకి ఓట్లు వేస్తారనే భయంతో పోస్టల్ బ్యాలెట్ ను తగ్గించేందుకు, కొందరు అధికారులతో చేతులు కలిపి కుట్ర చేస్తుందని అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఉద్యోగులను చూసి జగన్ రెడ్డి వణికి పోతున్నాడని అశోక్ బాబు అన్నారు. జగన్ రెడ్డి కోసం పనిచేస్తున్న కొంత మంది అధికారులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు కాకుండా చేసేందుకు అయోమయానికి గురి చేస్తూ.. ఎలక్షన్ కమిషన్ సర్క్యులర్ అందకుండా చేశారన్నారు. ఆదేశాలు లేవంటూ ఫారం12 లను తీసుకోవడం లేదని, ఫారం 12లను తీసుకున్నా ఎక్ నాలెడ్జ్ మెంట్ ఇవ్వడం లేదన్నారు.

నోడల్ ఆఫీసర్లు ఎవరో ఇంకా స్పష్టత లేకుండా ఉన్నారు. కొన్ని చోట్ల నోడల్ ఆఫీసర్లను ఇంకా నియమించలేదన్నారు. వెంటనే జిల్లా అధికారులు చర్యలు తీసుకుని నోడల్ అధికారులను నియమించి, నోడల్ ఆఫీసర్ ఎవరో కింది స్థాయి అధికారులకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఫారమ్ 12ను ఉద్యోగస్తుల నుండి తీసుకోవాల్సిన బాధ్యత, నియోజకవర్గాల్లో డూటీలో ఉన్న ఏఆర్వో, ఆర్వోలదేనని తెలిపారు. దీనిపై నిర్లక్ష్యంగా ఉంటే మూల్యం చెల్లించుకుంటారన్నారు.



ఉద్యోగస్తులు ఫారం 12 ఇచ్చేటప్పుడు ఖచ్చితంగా ఎక్ నాలెడ్జ్ మెంట్ తీసుకోవాలని సూచించారు. వైసీపీ ఉద్యోగుల ఓట్లపై కుట్ర చేస్తుందన్నారు. దీన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగస్తులు గమనించాలన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఉద్యోగ రిత్యా అధికారులు ఎవరైనా నియోజకవర్గంలో ఉన్నా ఫారం 12 కాపీలను తీసుకోవాల్సిన బాధ్యత ఏఆర్వో, ఆర్వోలపై ఉందన్నారు. ఖచ్చితంగా వారికి అందజేయాలన్నారు. మార్చి 26 నుండి వెలగపూడి సచివాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫారం12పై పనిచేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో నియోజకవర్గాల ఫారం 12 లు అన్నీ కూడా ఆ నియోజకవర్గాలకు వెళతాయి అని స్పష్టం చేశారు.

ఉద్యోగస్తులకు అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులంతా ఓటు రూపంలో బుద్ధి చెప్పాలనీ అశోక్ బాబు సూచించారు. లక్షల్లో ఉన్న పోస్టల్ బ్యాలెట్ లను తగ్గించేందుకు వైసీపీ కుట్ర చేస్తుందన్నారు. దీన్ని ఉద్యోగులు గమనించాలన్నారు. ఉద్యోలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు.టీడీపీ ప్రభుత్వంతోనే ఉద్యోగులకు మంచి జరిగింది, భవిష్యత్తులో కూడా జరుగుతుందన్నారు.

# కవల సోదరులకు భరోసా కల్పించిన సీఎం

**విశాఖ:**

పెందుర్తి..రాంపురంలో సీఎం వైఎస్ జగన్ మేమంతా సిద్ధం యాత్రలో ముఖ్యమంత్రిని కలిసిన దివ్యాంగులైన కవలలు. ట్రైసైకిల్ లో వచ్చి మరీ సీఎంని కలిసిన కవల సోదరులు. జి.జీవన్ కుమార్, జి.తరుణ్ కుమార్ తమ పై చదువులకు ముఖ్యమంత్రి సహాయం కోరారు. వీరిలో జీవన్ కుమార్‌కు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 815 మార్కులు వచ్చాయి. వైకల్యాన్ని అధిగమించి ఉన్నతశిఖరాలు చేరుకోవలనుకుంటున్నామని, అందుకు జగనన్న సహకారం కావాలని వారు కోరారు. కవల సోదరులను ఆత్మీయంగా పలకరించి, వారికి తగిన సహాయం అందిస్తామని సీఎం భరోసా కల్పించారు.



# ఉత్తరాంధ్ర వినాశకారి జగన్ రెడ్డి

- ఉత్తరాంధ్ర వినాశకారి జగన్ రెడ్డికి విశాఖలో అడుగుపెట్టే అర్హత లేదు
- లాభాల్లో ఉన్న గంగవరం పోర్టును కమీషన్ల కోసం తెగనమ్మిన ఘనుడు జగన్ రెడ్డి
- నేడు విశాఖ పోర్టును అంపశయ్యపైకి నెట్టి... విద్యుత్ బిల్లుల కోసం వేధిస్తున్న వంచకుడు ఈ జగన్ రెడ్డి
- రుషి కొండకు గుండు కొట్టి విశాఖను గంజాయి, డ్రగ్స్ కు అడ్డాగా మార్చిన వ్యక్తి జగన్ రెడ్డి
- సిద్ధం పేరుతో ఏ ముఖం పెట్టుకుని విశాఖలో అడుగుపెడతారు
- సైకో మోసాలను తిప్పికొట్టి ఉత్తరాంధ్ర ప్రజలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**మంగళగిరి,మహానాడు:**

ఉత్తరాంధ్ర వినాశకారి జగన్ రెడ్డికి విశాఖలో అడుగుపెట్టే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. లాభాల్లో ఉన్న గంగవరం పోర్టును కమీషన్ల కోసం తెగనమ్మిన ఘనుడు, నేడు విశాఖ పోర్టును అంపశయ్యపైకి నెట్టి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విద్యుత్ బిల్లుల కోసం వేదిస్తున్న వంచకుడు జగన్ రెడ్డి అని తెలిపారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 90 శాతం పడిపోయిన ఉత్పత్తి**

జగన్ రెడ్డి గంగవరం పోర్టును తెగనమ్మాక పోర్టులో విశాఖ స్టీల్ కు కోకింగ్ కోల్ దిగుమతికి కోసం ఉన్న ప్రత్యేక బెర్త్ మాయం అయ్యింది. 100 ఎకరాల స్టాక్ యార్డ్ మాయం అయ్యింది. గంగవరం పోర్టును డీవీఎస్ రాజు నడుపుతున్న సమయంలో విశాఖ స్టీల్ కు హ్యాండిలింగ్ ఛార్జ్ టన్నుకు రూ. 270 ఉంటే.. జగన్ రెడ్డి పోర్టును అమ్మాక అధికా కాస్త రూ.350 కి పెరిగింది. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను జగన్ రెడ్డి సర్కార్ పట్టించుకోక పోవడంతో పోర్టు స్తంభించింది.

గంగవరం పోర్టు స్తంభించడంతో విశాఖ స్టీల్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా నిలిచిపోయింది. దీంతో 90 శాతానికి పైగా స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి పడిపోయింది. నేడు గంగవరం పోర్టు మూసివేతకు, విశాఖ స్టీల్ ప్లాంట్ ఐసీయూలో చేరడానికి కారకుడు జగన్ రెడ్డే. కోడి గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ కు బాధ్యత లేదా ? పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం దేనికి చేయడం లేదు? జగన్ రెడ్డి తుగ్లక్ చర్యలతో విశాఖ ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. గతంలో ప్రతి రోజు 14 వేల నుండి 15 వేల టన్నుల స్టీల్ ఉత్పాదన జరుగుతూ ఉండేది. ఇవాళ అది కాస్త 4 వేల టన్నులకు పడిపోయింది. అది కూడా 50% కెపాసిటీతోనే నడుస్తోంది.



విశాఖ స్టీల్ ప్లాంట్ లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడవాలి. కానీ నేడు ఒక్కటికి పడిపోయింది. నేడు గంగవరం పోర్టు స్తంభించడంతో విదేశాల నుండి దిగుమతి కావాల్సిన కోకింగ్ కోల్ ఆగిపోయింది. కనీసం విశాఖ ఉక్కు పరిశ్రమలో ఎప్పుడూ లక్ష టన్నుల కోకింక్ కోల్ నిల్వ ఉండేది. ఇవాళ కేవలం 4 టన్నుల కోకింగ్ కోల్ మాత్రమే ఉంది. జగన్ రెడ్డి తుగ్లక్ చర్యల వలన విశాఖ స్టీల్ ప్లాంట్ ఎప్పుడైనా ఆగిపోయే పరిస్థితికి వచ్చిందని పట్టాభి మండిపడ్డారు.

**కమీషన్ల కోసం ఆదానికి పోర్టును కట్టబెట్టిన జగన్ రెడ్డి**

రాష్ట్రానికి ఏం చేశాడని జగన్ కు ప్రజలు జేజేలు కొడతారు. జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు చేసిన వినాశనానికి ప్రత్యక్ష రూపం గంగవరం పోర్టు. అవసరం లేకున్నా లాభాలల్లో ఉన్న పోర్టును తెగనమ్మాడు. గంగవరం పోర్టు అమ్మకంపై ప్రతిపక్షాలు, ప్రజలు నిలదీసినా అదానికి కట్టబెట్టి జగన్ రెడ్డి కమీషన్లు దండుకున్నాడు. గంగవరం పోర్టు ఏర్పాటు చేసేందుకు ఏ గ్రామాల్లో అయితే భూములు తీసుకున్నారో గంగవరం పోర్టులో అక్కడి ప్రజలకు ఉద్యోగాలు కల్పించారు. వారు వేతనాల పెంపుపై ఆందోళన చేస్తున్నారు.

వాళ్లు గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరడంలేదు. ఇవాళ పెరిగిన కనీస వేతనాలను అడుగుతున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ లను అడుగుతున్నారు. న్యాయబద్ధమైన కోర్కెలు కోరుతున్నారు. దానికే ఆందోళన చేస్తున్నారు. నిరసనలు చేస్తున్నా యజమాన్యం జరుపుతున్న చర్చలు సఫలీకృతం కావడంలేదు. జిల్లా కలెక్టర్ మాట్లాడినా అది కూడా అమలు కావడంలేదు. జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తికి గంగవరం పోర్టు నేడు పూర్తిగా స్తంభించి పోయింది.

**ఏ ముఖం పెట్టుకుని విశాఖకు వస్తున్నావ్ జగన్ రెడ్డి?**

గంగవరం పోర్టు స్తంభించిపోవడంతో నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ ఐసీయూలో ఉంది. కార్మికుల న్యాయబద్ధమైన ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన మేజర్ పోర్టు స్తంభించింది. అక్కడ ఉన్న మంత్రి గుడివాడ అమర్నాథ్ కు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాడు. ఇవాళ ఏ ముఖం పెట్టుకుని ముఖ్యమంత్రిని ఉత్తరాంధ్రాకు తీసుకు వస్తున్నాడు?

ఏ ముఖం పెట్టుకు పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్ విశాఖలో అడుగు పెడుతున్నాడు? గంగవరం పోర్టు ఇవాళ మూతపడటానికి కారకులు మీరు కాదా ? ముందు మీరు దీనికి సమాధానం చెప్పండి. ఆరోజు అవసరం లేక పోయినా ప్రభుత్వ వాటాను తెగనమ్మింది మీరు కాదా ? ఇవాళ సిద్ధం అంటా దేనికి అయ్యా సిద్ధంగా ఉన్నారు మీరు. ఈ రకంగా పరిశ్రమలను మూత వేయడానికి సిద్ధమా? మీ కమీషన్లకోసం మీ వాటాలకోసం ప్రభుత్వ ఆస్తులను తెగనమ్మడానికి సిద్ధమా ? ఇవాళ దీనికి జవాబు చెప్పాల్సిన బాధ్యత మీదే.

**ఆదుకోకుండా కరెంట్ బిల్లులు కట్టాలని వేధింపులు**

కార్మికుల న్యాయబద్ధమైన కోర్కెలు పట్టించుకోకుండా.. పోర్టును తెగనమ్మి దాని ప్రభావం విశాఖ స్టీల్ ప్లాంట్ పై పడుతుంటే నేడు సిద్ధం అని జగన్ రెడ్డి వస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఈ రకంగా దిగజారడానికి కారణం మీరు కాదా ? కరెంట్ బిల్లు కట్టలేదని వైజాక్ స్టీల్ పీకల మీద కూర్చున్నారు. ఫీజులు పీకేస్తామని బెదిరిస్తున్నారు.. స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాల్సింది పోయి బిల్లులు కట్టలేదని జగన్ రెడ్డి సర్కార్ విద్యుత్ అధికారులను పంపి ఫీజులు పీకమని చెప్పడం సిగ్గుచేటు.

**నాశనం చేయడానికే జగన్ సిద్ధం**

కమిషన్ల కక్కుర్తికి జగన్ రెడ్డి ఏది చూసినా అమ్మేయడమే. గతంలో స్టీల్ ప్లాంట్ వద్ద ఉన్నవేల ఎకరాలను అమ్మేయమన్నాడు. ఇవాళ దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పిన తరువాతే విశాఖలో అడుగుపెట్టాలి. గంగవరం పోర్టును దేనికి తెగనమ్మారు.? గంగవరం పోర్టులో పరస్థితులు ఈ రకంగా దిగజారిపోవడానికి కారకులు మీరు కాదా? గంగవరం పోర్టు మీరు అమ్మకుండా ఉండి ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఇన్ని కష్టాలు వచ్చి ఉండేవా? ఇవాళ వీటి అన్నింటికి కారకులు మీరు కాదా జగన్ రెడ్డి?

విశాఖ ఉక్కు విలవిలలాడుతోంది దీనికి ఏమి సమాధానం చెబుతారు? ప్రొడక్షన్ పడిపోవడంతో 20వ తేదీ వచ్చినా సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. 50 శాతం మాత్రమే జీతాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి గా మీరు చొరవ తీసుకుని గంగవరం పోర్టులో సమస్యను పరిష్కరిస్తే ఇవాళ స్టీల్ ప్లాంట్ కు ఇటువంటి సమస్య ఉత్పన్నం అవుతుందా ? ఆ పని ఎందుకు చేయలేకపోయారు? ఇటువంటి పనులు చేసి మళ్లీ సిద్ధం అంటున్నారు. నాశనం చేయడానికే మీరు సిద్ధంగా ఉంటారు. పరిశ్రమలను మూతవేయడానికే సిద్ధంగా ఉంటారు. కార్మికుల పొట్ట గొట్టడానికి మీరు సిద్ధంగా ఉంటారు. ఎప్పుడైనా మంచి చేశారా మీరు.

**తుపాన్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకున్న చంద్రబాబు**

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించిన రాష్ట్రం ఇది. హుదూద్ తుఫాన్ తో విశాఖ స్టీల్ ప్లాంట్ కు తీవ్ర నష్టం జరిగి పవర్ ఆగిపోతే , వారంలో విద్యుత్ ను పునరుద్ధరించి స్టీల్ ప్లాంట్ కు అందించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు కృషి తోనే గంగవరం పోర్టు నుండి విశాఖ స్టీల్ ప్లాంట్ కు అవసరమైన కోకింగ్ కోల్ దిగుమతి నేరుగా చేరుతుంది. గతంలో విశాఖ పోర్టునుండి కోకింగ్ కోల్ విశాఖ స్టీల్ ప్లాంట్ కు చేరాలంటే అధిక రవాణా ఛార్జీల భారం ఉండేది. చంద్రబాబు విజన్ తో విశాఖ స్టీల్ ప్లాంట్ కు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేసి నేరుగా బొగ్గు తరలింపుకు పూనుకున్నారు. దీంతో అధిక ఛార్జీల భారం పూర్తిగా తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు మేలు జరిగింది.

**వాస్తవాలను ప్రజలు గమనించాలి**

గతంలో చంద్రబాబు విశాఖ అభివృద్ధి, గంగవరం పోర్టు ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు. ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రజలు గమనించాలి. కేవలం తన సొంత ఖజానాను నింపుకోవడానికి గంగవరం పోర్టును తెగనమ్మాడు ఈ జగన్. విశాఖ పోర్టు ఇవాళ విలవిలాడుతుంది. కోకింగ్ కోల్ బొగ్గు లేక విశాఖ స్టీల్ ప్లాంట్ అంపశయ మీద ఉంది. గంజాయి, డ్రగ్స్ కు విశాఖ ను అడ్డాగా మార్చి, రాజధాని పేరుతో రుషి కొండకు గుండు కొట్టి ప్యాలెస్ ను కట్టుకుని ప్రజలను మోసగించిన జగన్‌కు విశాఖలో అడుగు పెట్టే అర్హతలేదు.

విశాఖలో అడుగు పెడుతున్న జగన్‌ను ఉత్తరాంధ్ర ప్రజలే నిలదీయాలి అని పట్టాభి అన్నారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 22, ఏప్రిల్ 2024



# తెలుగు ప్రజల సాక్షిగా...





- **టీడీపీ అభ్యర్థులతో ప్రమాణం చేయించిన చంద్రబాబు**
- **ఉండవల్లి నివాసంలో బీ ఫారాలు అందజేత**

**అమరావతి, మహానాడు:**

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు ఆదివారం బీ ఫారాలు అందజేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం శ్రీకాకుళం జిల్లా అభ్యర్థులతో మొదలుపెట్టి ఒక్కో జిల్లా పార్లమెంటు /అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థులతో ప్రమాణం చేయించారు.

### తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎంపికైన నేను...

“తెలుగుదేశం పార్టీ శాసనసభ/పార్లమెంటు అభ్యర్థిగా ఎంపికైన నేను పార్టీ ఆశయాలకు, సిద్ధాంతాలకు, నిర్ణయాలకు ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని, పార్టీకి విధేయతతో ప్రజా సంక్షే మం కోసం నిరంతరం కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నాకు రాజకీయ జీవితాన్ని ప్రసాదిం చిన తెలుగుదేశం పార్టీ సాక్షిగా నీతి, నిజాయితీతో నిరాడంబరంగా ప్రజా సేవకు అంకితమ వుతాను. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నైతిక విలువలతో కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వ వర్గ సంక్షేమానికి, ఆదర్శవంతమైన సమాజం కోసం కృషి చేస్తాను. ప్రజా తీర్పు ద్వారా నాకు సంక్రమించే పదవిని బాధ్యతాయుతంగా స్వీకరించి దేశ, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తాను. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయసాధనకు పాటుపడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తాను. నేడు విధ్వంసమైన మన రాష్ట్రాన్ని పునర్నిర్మిం చుకోవడంలో భాగస్వామిని అవుతాను. ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల ప్రాణాలకు రక్షణ గా నిలుస్తాను. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా మనసా, వాచా, కర్మేణా కృషిచేస్తానని మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను” అంటూ ప్రతిజ్ఞ చేయించారు.
























































జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 22, ఏప్రిల్ 2024


# గంగాధరశాస్త్రిని కలిసిన రామినేని, పాతూరి




హైదరాబాద్,మహానాడు:
ప్రసిద్ధ ధార్మిక, సామాజిక సేవా సంస్థ 'రామినేని ఫౌండేషన్' చైర్మన్ రామినేని ఆదివారం ధర్మ ప్రచారక్, ఆ సంస్థ కన్వీనర్, బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణంతో కలిసి హైదరాబాద్‌లోని 'భగవద్గీత ఫౌండేషన్'ను సందర్శించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎల్.వి.గంగాధరశాస్త్రిని శాలువాతో సత్కరించారు. అనం తరం బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సంస్కృతి, సంప్రదాయాలు కోసం బీజేపీ చేస్తున్న కృషిపై చర్చించారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం తేవాలి

- దాడులు ఆపకుంటే ఎన్నికల బహిష్కరణ
- అర్చక, పురోహిత సంఘం వెల్లడి

కాకినాడ,మహానాడు:
రాష్ట్రంలో బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం తేవాలని, కాకినాడ జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణ సామాజికవర్గంపై జరుగుతున్న దాడులు ఆపని పక్షంలో ఈ ఎన్నికలు బహిష్కరిస్తామని బ్రాహ్మ ణ, అర్చక, పురోహిత సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. ఆదివారం బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయాన్ని రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు డి.హెచ్.వి.సాంబశివరావు, కామర్స్ చిరంజీ వి, పి.సోమసుందరం, వడ్డాది గోపికృష్ణ, కె.హనుమంతరావు, జొన్నలగడ్డ కామేష్ తదితరులు సందర్శించి అర్చకులతో మాట్లాడారు. యు.కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో వివాహం చేయించేందుకు వచ్చిన ఇద్దరు పురోహితులపై అక్కడి వర్గం వారు అత్యంత దారుణంగా దాడి చేశారని, ఇది ఖచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. ఎవరైతే ఈ వీడియో తీసి దానికి ఒక పాట జోడిరచి ఆ డీప్ క్రియేషన్ వీడియో సృష్టించి సోషల్ మీడియాలో పెట్టా రో వారిపై పోలీసులు క్రిమినల్ కేసు పెట్టాలని, లేనిపక్షంలో ఎన్నికలను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. మూలపేట గ్రామ పెద్దలతో సమావేశం పెట్టించి ఆ పురోహితునికి బహిరంగ క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. ఇక బిక్కవోలు దేవాదాయ శాఖకు చెందిన లక్ష్మీ గణపతి ఆలయంలో అర్చకులకు పోటీగా మరో నూతన వ్యక్తిని తీసుకొచ్చే విషయంలో కూడా నేరుగా ఆలయానికి వెళ్లి చర్చించామన్నారు. ఈ రెండు ఘటనలపై దేవాదాయ కమిషనర్, జాయింట్ కమిషనర్‌లతో మాట్లాడినట్లు చెప్పారు. బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయంలో నూతనంగా ఏ అర్చకుడిని నియమించడం లేదని చెప్పారన్నారు.

రెండురోజుల్లో అర్చకులతో ఈవోను కూడా పిలిపించి మాట్లాడుతానని జాయింట్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మూలపేటకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరగా పిఠాపురం సీఐకు సూచించినట్లు తెలిపారు. తమకు మద్దతుగా ఉన్న రాష్ట్ర బ్రాహ్మణ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి ఉద్యమకారులకు అన్యాయం

- టికెట్లు ఇవ్వకపోవటం టీడీపీ తప్పిదమే
- బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య
- తగిన నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబుకు విజ్ఞప్తి

అమరావతి, మహానాడు:
అసెంబ్లీ ఎన్నికల టికెట్ల కేటాయింపులో రాజధాని అమరావతి ఉద్యమకారులను గుర్తించకపోవడం, దళితోద్యమాలను గుర్తించకపోవడం టీడీపీ తప్పిదమేనని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య అన్నారు. 175 అన్నం ముద్దల్లో ఒక్క ముద్ద కూడా 1600 రోజుల అమరావతి జెండాకు పెట్టకపోవటం చాలా బాధాకరమని వ్యాఖ్యానించారు. ప్రజా ఉద్యమాలు లేకుండా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో ప్రతిపక్షాల విజయం అసాధ్యమని చెప్పిన ఆయన వైకాపా పాలనలో దగాపడ్డ తొలి బాధితులు దళితులేనని గుర్తుచేశారు. దళితుల నామస్మరణ లేకుండా ఎన్నికలు లేవని కానీ, అసెంబ్లీలో దళిత ఉద్యమ నాయకులకు ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీట్ల కేటాయింపుల ప్రక్రియలో



మార్పులు - చేర్పులు చేస్తున్న నేపథ్యంలో అసెంబ్లీలో అమరావతి గళం వినిపించేలా చంద్రబాబు తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# సీపీఐ నేతలతో భట్టి విక్రమార్క చర్చలు

- పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం
- మతోన్మాద బీజేపీని అడ్డుకునేందుకేనని వెల్లడి

హైదరాబాద్, మహానాడు:
సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివా రం చర్చలు జరిపారు. అనంతరం మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరుల సూచన మేరకు సీపీఐ నాయకులతో చర్చించినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు, రాజకీయ అంశాలను చర్చించడం జరిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో లౌకికవాదాన్ని కాపాడే క్రమంలో రాష్ట్ర అభివృద్ధి కోసం మతోన్మాద బీజేపీని అడ్డుకునేందుకు ఇరు పార్టీలు కలిసి ప్రయాణించాలనే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ లోని 17 లోక్‌సభ స్థానాల్లో కలిసి ముందుకు సాగుతామని వివరించారు. మతోన్మాద బీజేపీని అడుగు పెట్టకుండా కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలోకి మతోన్మాద బీజేపీని అడుగుపెట్టకుండా చేసేందుకు నిటారుగా నిలబడి మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేసేలా అవగాహన కుదిరినట్లు తెలిపారు.



## తొందరపడొద్దు...

# మద్దతు ధర ఇప్పిస్తా..

- రైతులకు మాజీ మంత్రి హరీష్‌రావు భరోసా
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన
- అధికారుల దృష్టికి ఫోన్‌లో సమస్య
- తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి

సిద్దిపేట, మహానాడు:
సిద్దిపేట నియోజకవర్గం పెద్దకోడూరు గ్రామ పరిధిలోని మెట్టుబండల దగ్గర కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదివారం పరిశీలించారు. అనంతరం రైతుల తో మాట్లాడుతూ అధైర్య పడొద్దు...తొందరపడి తక్కువ ధరకు అమ్మకండని సూచించారు. రూ.2203 మద్దతు ధర ఇప్పిస్తా..అధికారులతో మాట్లాడి అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. ఆ తర్వాత వారి ముందే అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీఎం, సివిల్ సప్లయీస్, ఐకేపీ అధికారులతో మాట్లాడారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని కోరారు. 15 రోజు ల నుంచి ధాన్యంతో ఇక్కడే ఉంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షంతో ధాన్యం తడిచిందని, ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు ధాన్యం కొని రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయి. మోటార్లు కాలిపో తున్నాయి. రైతుబంధు పడడం లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు గిట్లుందా అని హరీష్‌రావు రైతులను అడిగారు. దీనికి రగునవ్వ అనే రైతు మాట్లాడుతూ 15 రోజుల నుంచి ఇక్కడే ఉంటున్నాం.. ధాన్యం కొనే నాథుడే లేడన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బాగానే ఉందన్నారు. నారాయణ అనే రైతు మాట్లాడుతూ నా రెండు మోటార్లు కాలిపోయాయ్ సార్...కేసీఆర్ ఉన్నపుడు 24 గంటల కరెంట్ ఉంది. ఇప్పుడు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియడం లేదని సమాధాన మిచ్చారు. మోహన్ రెడ్డి, స్వామి అనే రైతులు మాట్లాడుతూ ఒక వైపు కరెంట్ తిప్పలు..అటు రైతు బంధు లేదు... ఏదీ లేదు. కేసీఆర్ పెద్ద మనిషి ఉన్నప్పుడే అన్నీ ఉండే సార్...ఆ సారే మరలా రావాలి అని తెలిపారు. దీంతో స్పందించిన హరీష్‌రావు రైతు రుణమాఫీ రూ.2 లక్షలు ఇవ్వలేదు. రైతుబంధు ఇవ్వలేదు. బోనస్ రూ.500 ఎగ్గొటిండు అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను వారికి వివరించారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో మంచి భవిష్యత్తు

- పదేళ్లుగా ఏమీ చేయలేదనటం అబద్ధం
- కేంద్ర పథకాలు వాడుకుంటూ వైసీపీ దుష్ప్రచారం
- బీజేపీ ఏపీ ఎన్నికల పేరాల చంద్రశేఖర్

విజయవాడ, మహానాడు:
నరేంద్ర మోదీ నాయకత్వం పదేళ్లుగా ఏమీ చేయలేదని వైసీపీ ప్రభుత్వం అడుగుతోందని దానిని ఖండిస్తున్నట్లు బీజేపీ ఏపీ ఎన్నికల సమన్వయకర్త పేరాల చంద్రశేఖర్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణరాజు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు లంకా దినకర్, ఆర్.డి.విల్సన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రం తమ పథకాలుగా చెప్పుకుంటూ తప్పు దారి పట్టిస్తుందన్నారు. అగ్రవర్ణాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్ బిల్లు, బీసీ కమిషన్ వల్ల ఆయా వర్గాలకు మేలు జరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 1.22 కోట్ల ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేసినట్లు చెప్పారు. చేతి వృత్తుల వారికి రుణాలు, పరికరాలు అందించినట్లు తెలిపారు. 4500 కి.మీ అదనపు హైవే లను నిర్మించడం జరిగిందన్నారు. వైద్య రంగం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని, 2,60,000 మంది వీధి వ్యాపారులకు రూ.10 వేల




చొప్పున అందించినట్లు వివరించారు. ఏపీలో 18 రకాల చేతివృత్తుల వారికి పీఎం విశ్వకర్మ ఉపయోగపడుతుందని తెలిపారు. 23,800 కోట్లు టోటల్ గ్రాంట్ ఎయిడ్ ఇచ్చినట్లు వివరించారు. బీజేపీపై ఆరోపణలు మానుకోవాలని హితవుపలికారు.

## ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్

# ఓటుకు చర్యలు చేపట్టాలి

- ఎవరికి ఇవ్వాలో సందేహాలు నివృత్తి చేయండి
- ఓపీవోలకు శిక్షణ ఇప్పించాలి
- కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వర్ల రామయ్య లేఖ

అమరావతి, మహానాడు:
ఎన్నికల విధుల్లోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు తప్పనిసరిగా వినియో గించుకునేలా చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆదివారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్లపై పీవో, ఏపీవోలకు శిక్షణ ఇచ్చిన విధంగానే ఓపీవో (అదర్ పోలింగ్ ఆఫీసర్స్)లకు శిక్షణ ఇవ్వాలని కోరారు. పోలీసులు, డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనింగ్ పర్సనల్స్ వంటి ఓపీవోలకు శిక్షణ ఇవ్వకపోతే వారు పోస్టల్ బ్యాలెట్‌ను సరిగా వినియోగించుకోలేరని తెలిపారు. 2019 సాధా రణ ఎన్నికల లెక్కల ప్రకారం దాదాపు 56,545 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తిరస్కరణకు గురయ్యాయని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఎలా నింపాలో తెలియకే ఇంత పెద్ద మొత్తంలో ఈ విధంగా జరిగిందని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై సమగ్ర శిక్షణ ఇచ్చి వినియోగించుకునేలా చూడాలని కోరారు. నియోజక వర్గానికి దాదాపు 50 బస్సులు, 50 జీపులు ఎన్నికల విధుల్లో ఉంటాయని, రాష్ట్రం మొత్తం దాదాపు 18,000 వాహనాలు ఉంటాయన్నారు. ఎన్నికల విధులు నిర్వహించబోతున్న డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు, ఐటీ ఉద్యోగులను ముందుగా గుర్తించి



వారికి ఫామ్-12 తప్పనిసరిగా అందే లా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓపీవోలు ఫామ్-12ను ఎవరికి సమర్పించాలనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయని, వారు ఓటరుగా ఉన్న ప్రాంతంలోని ఆర్వోకు సమర్పించాలా? లేక ఓపీవో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్వోకు ఇవ్వాలా? అన్న గందరగోళంలో ఉన్నారని తెలిపారు. ఫామ్-12 సమర్పించే ప్రతి ఓపీవోకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల తాకిడి ఎక్కువగా ఉండే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో అదనపు గెజిటెడ్ ఆఫీసర్లను నియమించాలని విజ్ఞప్తిచేశారు.

పై అన్ని సందేహాలను నివృత్తి చేసి ప్రతి పోస్టల్ బ్యాలెట్ ఓటరు తమ ఓటుహక్కు తప్పనిసరిగా తప్పులు దొర్లకుండా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 22, ఏప్రిల్ 2024



# ఎంతమంది దేవుళ్లపై ప్రమాణం చేస్తారు?

- ఓట్ల కోసం రేవంత్ కోడ్ ఉల్లంఘిస్తున్నారు
- ఆయన భాష అభ్యంతరకరం
- పవర్ మినిస్టర్‌కు పవర్ లేదంటే...
- సామాన్యుల సంగతి ఏంటి?
- పైరవీలకు అడ్డాగా కార్యాలయాలు
- బీఆర్ఎస్ నేత కె.పి.వివేకానంద



హైదరాబాద్, మహానాడు:

బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావే శంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో అభ్యంతరకర భాషను వాడుతున్నారు. ఇచ్చిన హామీలు, గ్యారంటీలు మరిచి మోసగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్థానాలు గెలవకపోతే సీఎం కుర్చీ పోతుందని రేవంత్‌రెడ్డి భయపడుతున్నారు. ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేస్తామని మహబూబాబాద్, మెదక్ సభల్లో దేవుడిపై ప్రమాణం చేశారు. అలా ఓట్లు అడగడం అంటే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుంది. 420 హామీలు నెరవేర్చడా నికి రేవంత్ రెడ్డి ఎంతమంది దేవుళ్లపై ప్రమాణం చేస్తారని ప్రశ్నించారు. ఆయన ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తొక్కి సీఎం అయ్యారు. రేవంత్‌ను వి.హెచ్, సర్వే సత్యనారాయణ, మోత్కుపల్లి నర్సింహులు వ్యతిరేకిస్తున్నారు. రేవంత్‌రెడ్డి కరెంటు తీగ అయితే ఫీజులు ఎగిరిపోతాయని కౌంటర్ ఇచ్చారు. రేవంత్ చేసేది ఓట్ల జాతరని విమర్శిం చారు. రాష్ట్రంలో ప్రజలు సాగు, తాగునీరు, కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భట్టి విక్రమార్క ఆదివారం సీపీఐ ఆఫీస్‌కు వెళితే అక్కడ అరగంట పాటు కరెంటు పోయింది.

పవర్ మినిస్టర్‌కు పవర్ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీజేపీలో చేరుతారని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అంటున్నారు. పార్టీ కార్యకర్తలను కాపా డుకునే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారు.

### హోల్‌సేల్‌గా అమ్మేయడం ఖాయం

గాంధీ భవన్‌కు తాళం వేసి ఇంటి నుండే అన్ని వ్యవహారాలు నడుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ హోల్ సేల్‌గా అమ్మేస్తారు.

ప్రజా సమస్యల పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పిలిపించుకుని కాంగ్రెస్ కండువా కప్పే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, గడ్డం రంజిత్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తిరుగుబాటు చేస్తోంది. హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ కుదేలయింది. బిల్డర్లకు పర్మిష న్లు ఎందుకు ఆపుతున్నారు. సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమంత్రి నివాసం పైరవీలకు అడ్డాగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలు లేవు. ముదిరాజ్ ఎమ్మెల్యే మీ పార్టీ

లో ఉన్నా ఇప్పటివరకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదో సమాధానం చెప్పాలి. ఎన్నికల్లో ఓట్లు వేస్తేనే ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో మంచి ఫలితాలు వస్తాయని, హైదరాబాద్ నగరంలో కేటీఆర్ రోడ్ షోలు ఉంటాయని వివరించారు.



# నీతి, జాతి లేని పార్టీలను నమ్మొద్దు

- మల్కాజ్‌గిరి అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏం చేస్తారో అడగండి..
- రాజకీయాలు ఎందుకని నిలదీయండి
- ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

హైదరాబాద్, మహానాడు:

అడ్డమైన ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కోరారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజక వర్గంలోని అస్మద్ పేటలో పప్పుపటేల్ నివాసంలో ఆదివారం స్థానికులు ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఇంకా కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్, బీజేపీ నాయకులు కాంతారావు, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, స్థానిక బీజేపీ నేతలు, అపార్ట్‌మెం ట్ వాసులు, మార్వాడీ, వైశ్య సంఘాల ప్రతినిధులు, బోయినపల్లి నగరశాఖ సభ్యులు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో ఈటెల మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటు వేయడానికి ఇష్టపడని వారు కూడా మోదీ పదేళ్ల పాలన చూసి ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు..66 హామీలు ఇచ్చారు. ఎవడు ఎటుపోతే నాకేంటి..నేను సీఎం అయితే చాలు అని అడ్డమైన ప్రకటనలు చేసి మోసగించారు...వారికి నీతి, జాతి లేదని మండిపడ్డారు. నేను 14 ఏళ్లు తెలంగాణ కోసం కొట్లాడా... పేరు కేసీఆర్‌కు రావొచ్చు కానీ, కష్టపడిరది మేము. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రాణాలు పణంగా పెట్టి రోగుల మధ్య తిరిగిన బిడ్డను నేను. ఎవరికీ తలవంచకుండా ప్రజల బాగే అజెండాగా బతుకుతున్నాం. రాజకీయాలను స్వలాభం కోసం కాకుండా.. ప్రజల కోసం అనే భావన ఉన్న వాళ్లం. మల్కాజిగిరి సంపూర్ణ అభివృద్ధి ఒక్క బీజేపీతోనే సాధ్యం. సంపూర్ణంగా ఆశీర్వదించాలని కోరారు. 38 లక్షల ఓటర్ల ను నేను నేరుగా కలిసే అవకాశం లేదు.. మీరే కథానాయకుల్కె గెలిపించాలని కోరారు. కంటో న్మెంట్ అభ్యర్థి వంశ తిలక్ గొప్ప చదువులు చదువుకున్నారు. డాబు దర్పం లేకపోవచ్చు కానీ, సంస్కారవంతుడు. ఆయనను కూడా ఆశీర్వ దించమని కోరుతున్నాను. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మల్కాజ్‌గిరికి ఏం చేస్తారో అడగండి.. రియల్ ఎస్టేట్ చేస్తే చేసుకోమనండి... ఈ రాజకీయాలు ఎందుకని అడగాలని కోరారు.

# అబద్ధాల్లో రేవంత్‌కు ఆస్కార్ ఇవ్వాలి

- మెదక్ అభివృద్ధి నీ కళ్లకు కనిపించలేదా?
- ఏడుపాయల అమ్మవారి ఉసురు తగులుతుంది
- నా ఎత్తుతో ఏం పని..రైతుల గురించి ఆలోచించు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఫైర్

మెదక్, మహానాడు:

మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. మెదక్‌ను జిల్లా చేస్తామని చెప్పి ఇందిరాగాంధీ మోసం చేస్తే ఆ కలను నెరవేర్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు. రేవంత్ చెప్పవన్నీ అబద్ధాలే. మెదక్ రాందాస్ చౌరస్తా మీదుగా నామినేషనకు వెళ్లావు..అక్కడ అభివృద్ధి కనిపించలేదా? నువ్వు నామినేషన్‌కు వెళ్లిన కలెక్టరేట్ కట్టింది కేసీఆర్ కాదు...నిన్ను మెదక్‌కు రప్పించిన ఘనత కేసీఆర్‌దని వ్యాఖ్యానించారు. మెదక్‌కు రైలు తెచ్చింది కేసీఆర్..వంద కోట్లు ఖర్చు చేసి లైన్ తెచ్చాడు. మూడు జిల్లాలు చేసి మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాడు. గోదావరి నీళ్లు తెచ్చి చిట్టచివరి ఆయ కట్టుకు నీళ్లిచ్చాడు. ఇంత చేసినా కేసీఆర్ ఏమీ చేయలేదంటున్నావు. ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ వందకోట్లు ఇస్తే వాపసు తీసుకున్నావు. నీకు అమ్మవారి ఉసురు తగులుతుంది. అబద్ధా లు ఆడటంలో రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలి. ఉరికిచ్చి కొడ్తా..పేగులు మెడలో వేసు కుంటా, బొందపెడ్తా, మానవ బాంబునవుతా అంటున్నావు... ఇవేనా సీఎం మాట్లాడాల్సింది? హామీల గురించి అడిగితే హెచ్చరిస్తున్నావు కేసులు పెడుతున్నావు. రుణమాఫీ చేస్తానని చేయనందుకు 60 లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పు. మా అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని లోకల్ కాదంటున్నావు, ఆయన ఇక్కడే స్థిరపడిన ఓటర్.



కొడంగల్‌లో ఓడిపోయి మల్కాజిగిరికి పోయింది నువ్వు. నా ఎత్తుతో ఏం పని? రైతుల సమస్యలు పరిష్కరించు..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు 18 రోజులుగా వేచిచూస్తున్నా ప్రభుత్వం కొనడం లేదన్నారు.

మీ పార్టీ నేతలు వీహెచ్, మోత్కుపల్లిలనే నువ్వు కలవడం లేదు. ఇదేనా ప్రజా పాలన? హామీలు కోసం బాండు రాసిచ్చి బాండ్ల విలువ కూడా తీశావు. మెదక్‌లో గెలిచేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు.



# రూపెనగుంట్లలో కన్నా,లావుకు ఘన స్వాగతం

పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నకరికల్లు మండలం రూపెనగుంట్ల గ్రామంలో సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు పర్యటించారు. వారికి ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి వాడు కావాలా..గూండా కావాలా?

- డబ్బు తీసుకుని ఓట్లు వేస్తామా?
- నందికొట్కూరు ప్రజలు ఆలోచన చేయాలి
- 58 సార్లు తిరిగితే ఒక్కసారి కలిశారట
- ఇదేనా నాయకుడికిచ్చే గుర్తింపు?
- బహిరంగసభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి



కర్నూల్ జిల్లా నందికొట్కూరు, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కర్నూలు జిల్లా నందికొట్కూరులో భారీ బహిరంగ సభలో పీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్.షర్మిలారెడ్డి మాట్లాడారు. ఆర్థర్‌ను ఉద్యోగిగా కాదు...నాయకుడిగా ఉండాలని వైఎస్సార్ చెప్పారు. నాయకుడిని చేశారు..ఇప్పుడు ఆయనను జగన్ నిర్లక్ష్యం చేసి పక్కన పెట్టారు. రాజకీయాల మీద విసుగు చెంది ఆర్థర్ నా దగ్గరకు వచ్చా డు. ఈ రాజకీయాలు నాతో కాదమ్మా అని చెప్పాడు. లేదు నాయకుడుగా ఉండాలని చెప్పాను. రాజకీయం మొత్తం డబ్బు మయం అయిందమ్మ అని బాధపడ్డాడు. నందికొట్కూరు ప్రజలు ఆలోచన చేయాలి. డబ్బు తీసుకొని మనం ఓటు వేస్తామా? మంచి నాయకులను మనం వదులుకుంటామా? మంచి నాయకుడు ఆర్థర్ కావాలా? మాఫియాలు చేసే వైసీపీ నాయకులు కావాలా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఉండి జగన్ కోసం 58 సార్లు అపాయింట్‌మెంట్ అడిగితే ఒక్క సారి ఇచ్చాడట. ఇదేనా నాయకులకు ఇచ్చే గుర్తింపు? అని ప్రశ్నించారు. హంద్రీనీవా.. శ్రీశైలం బ్యాక్ వాటర్‌తో ఎత్తిపోతల పథకాలు కడితే 80 వేలు ఎకరాలు సాగు నీరు వచ్చేది. అలగనూరు రిజర్వాయర్ గండి పడితే కనీసం గండి కూడా పూడ్చలేదు. ప్రతి ఏటా 30 వేల ఎకరాలు ఎండిపోతుంటే గుండె తరుక్కుపోయింది అని ఆర్థర్ బాధపడ్డాడు. రైతులు అల్లాడిపోతుంటే చూడలేకపోయాడు. ఈరోజు వరకు నందికొట్కూరులో తాగడానికి గుక్కెడు నీళ్లు లేవు..ఇదేనా అభివృద్ధి అంటూ మండిపడ్డారు. ఆర్థర్ లాంటి నాయకుడు కాకుండా...గూండాలను గెలిపిద్దామా? నందికొట్కూరు ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కర్నూల్‌లో న్యాయ రాజధాని అని మోసం చేశారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే 10 ఏళ్ల ప్రత్యేక హోదా, మొదటి సంతకం 2.25 లక్షల ఉద్యోగాల మీద పెడతాం, మహిళలకు ఏడాదికి లక్ష ఇస్తామని తెలిపారు.



# ఎన్డీఏకు చిరంజీవి మద్దతు

- కూటమిగా ఏర్పడటం శుభపరిణామం
- చాలాకాలం తర్వాత పవన్ వల్లే మాట్లాడుతున్నా
- సీఎం రమేష్, పంచకర్ల రమేష్‌లను గెలిపించండి
- మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి, మహానాడు

ఏపీ రాజకీయాలపై మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. జనసేన, టీడీపీ, బీజేపీ ఒక కూటమిగా ఏర్పడడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్ వల్లే చాలాకాలం తర్వాత రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. అనకాపల్లి లోక్‌సభ ఎంపీ కూటమి అభ్యర్థి సీఎం రమేష్, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ ఈ వ్యాఖ్యలు చేశారు. వారిద్దనిని గెలిపించాలని ఓటర్లను కోరారు. తమ్ముడు కారణంగా చాలాకాలం తర్వాత రాజకీయాల గురించి మాట్లాడుతున్నాను. పవన్ కళ్యాణ్, చంద్రబాబు, బీజేపీ నాయకత్వం అందరూ మంచి కూటమిగా ఏర్పడ్డారు.

ఇది శుభపరిణామం... సంతోషంగా ఉంది. నా చిరకాల మిత్రుడు సీఎం రమేష్, పంచకర్ల రమేష్ ఇద్దరు నాకు కావాల్సిన వారు... ఇద్దరూ మంచివాళ్లే కాకుండా సమర్థులు. నియోజకవర్గాల అభివృద్ధికి దోహదపడతారు. ఆ విషయంలో నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. కేంద్రంతో సీఎం రమేష్‌కు ఉన్న పరిచయాలు అనకాపల్లి లోక్‌సభ స్థానం అభివృద్ధికి ఎంతగానో ఉపయో గపడతాయి. తద్వారా పంచకర్ల రమేష్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు కోరుకునే అభివృద్ధి పనులు సజావుగా జరుగుతాయి. అందరి ఆశీస్సులు వీరిపై ఉంటాయని నమ్ముతున్నాను. దయచేసి వీరిద్దరిని గెలిపించండి. నాదో పెద్ద కోరిక. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలి. దానికి మీరందరూ నడుం బిగించండి. ఇలాంటి వారికి ఓటు వేసి గెలిపించి మీ ఆశీస్సులు అన్ని విధాలుగా వీరికి ఉన్నాయనే నమ్మకాన్ని మాకు కలిగించండి అని విజ్ఞప్తి చేశారు. పంచ కర్ల రమేష్ తన దీవెనలతోనే రాజకీయ అరంగేట్రం చేశారని, ఎక్కడ ఉన్నా తనతో మాట్లాడు తూనే ఉంటారని వెల్లడించారు.

# అమరావతి
కృష్ణా, గుంటూరు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 22, ఏప్రిల్ 2024






## పేదరికం లేని సమాజమే కూటమి లక్ష్యం

- ప్రభుత్వం రాగానే సమస్యలు పరిష్కరిస్తాం
- వైసీపీని ఇంటికి పంపేందుకు ఏకం కావాలి
- కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు

**పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:**

ప్రపంచంలో అత్యున్నత స్థాయిలో రాణించే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని సమాజంగా నిర్మించడమే కూటమి యొక్క లక్ష్యమని సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరా వుపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ 6 పథకాలను వివరించారు. పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు మళ్లీ పరుగులు పెట్టించడానికి రోజుల్లోనే కూటమి ప్రభుత్వం రాబోతుంద న్నారు. దళిత మైనారిటీ వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని, గ్రామాల్లో డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని కూల దోసేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- గుంటూరును...గుంటలూరుగా మార్చారు
- పశ్చిమ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి
- 29వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

**గుంటూరు,మహానాడు:**

రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డి అని, ఆ శని నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి పిలుపు నిచ్చారు. ఆదివారం 29వ డివిజన్‌లోని రామిరెడ్డి నగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక సమస్యలపై మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆమె డ్రైనేజీ సమస్యలు కూడా తీర్చలేని స్థితిలో అధికార పార్టీ నేతలు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరును గుంటలూరు గా మార్చింది వైకాపా ప్రభుత్వం కాదా? అభివృద్ధి విషయంలో స్థానిక వైకాపా కార్పొరేటర్లు కౌన్సిల్‌లో బహిరంగంగా అసహనం వ్యక్తం చేసిన విషయం వాస్తవం కాదా? ప్రశ్నించారు.

మేము ప్రజల తరఫున ప్రశ్నిస్తే మా మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో వైకాపాకు చూపిస్తానని ఆమె సమాధానమిచ్చారు.



## జగన్ పాలనపై విసుగెత్తి మార్పు కోరుకుంటున్నారు

- మంచి ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారు
- కూటమిపై అద్భుతమైన స్పందన కనిపిస్తోంది
- తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్

**గుంటూరు జిల్లా తెనాలి, మహానాడు:**

తెనాలి మండలం పరిధిలోని కటెవరం, ఎరికిలపూడి గ్రామా లలో ఆదివారం ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి తెనాలి అభివృద్ధి ప్రణాళికను వివరించి ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు అనేక సమస్యలను విన్నవించారు. అనంతరం మనోహర్ మాట్లా డుతూ గ్రామాల్లో పర్యటిస్తుంటే అద్భుతమైన స్పందన కనపడుతుందని, ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమం పేరుతో మోసగించిందని ప్రజలు భావిస్తు న్నారని, పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమం విషయంలో కూడా వివక్షత చూపిస్తున్నారని, క్షేత్రస్థా యిలో ప్రజలు కనీస మౌలిక వసతులు లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థ, సాగునీటి సమస్యలు, రోడ్డుపై గుంటలు ఏళ్ల తరబడి పేరుకుపోయాయ న్నారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ఫీజు ఎగ్గొట్టిన దొంగమామ జగన్‌రెడ్డి

- ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా?
- వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు
- మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ప్రచారం

**వినుకొండ, మహానాడు:**

రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థుల ఫీజులు కూడా ఎగ్గొట్టిన దొంగమామ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు ఎద్దేవా చేశారు. రూ.30 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టి ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా ఇవ్వకుంటే పిల్లల చదువులెలా సాగేదని ప్రశ్నించారు. ఐదేళ్లలో వారిని నిలువునా ముంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఈపూరు మండలం వనికుంట, పెదకొండాయపాలెం, చినకొండాయపాలెం, బొగ్గరంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన ఉమ్మడి జిల్లాల పార్టీ రాష్ట్ర కన్వీనర్ సంకర శ్రీనివాసరావుతో కలిసి జీవీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో స్థానికులు, నాయకులు వారికి అపూర్వస్వాగతం పలికారు. జనసందోహం మధ్య రోడ్‌షో నిర్వహించారు. వీరికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యా, ఉపాధి రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం జగన్ ఏలుబడిలో మచ్చుకైనా కనిపించలేదన్నారు. అతడి ఐదేళ్ల పాలనలో పేద తల్లులపై ఫీజుల రూపంలో రూ.3,174 కోట్లు భారం వేశారని వాపోయారు. పూర్తి కావొస్తున్న విద్యా సంవత్స రానికి కూడా నాలుగు విడతలుగా వేయాల్సి ఉండగా ఒక్క త్రైమాసికానికే బటన్ నొక్కి, అందులోనూ 50 శాతం మంది ఖాతాల్లో ఇప్పటికీ డబ్బులు వేయలేదని ధ్వజమెత్తారు. పైగా పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు ప్రైవేటు కాలేజీల్లో ఫీజుల చెల్లింపులు నిలిపివేసి పేదపిల్లలను



పెద్ద చదువులకు దూరం చేశారని, ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. విద్యార్థులెవరూ అధైర్య పడొద్దని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే వారందరికీ అండగా ఉంటా మన్నారు.

మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు డబ్బు వెదజల్లేందుకు సిద్ధమయ్యారని, వైసీపీ నాయకులు ఓటుకు ఎంత ఇచ్చినా తీసుకొని సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు మేడం రమేష్ పాల్గొన్నారు.

## కూటమికి బీసీ సంఘాల మద్దతు

- చంద్రబాబును కలిసిన కేశన శంకర్రావు

**గుంటూరు, మహానాడు:**

ఎన్డీఏ కూటమికి బీసీ సంఘాల మద్దతు అందిస్తామని రాష్ట్ర బీసీ నాయకుడు కేశన శంకర్రావు చెప్పారు. టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఆదివారం గుంటూరు పార్లమెంట అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో శంకర్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ బీసీ సంఘాల సమస్యలను పరిష్కరించాలని చంద్రబాబును కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు న్యాయం చేసేలా పనిచేస్తామని బాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం చేకూరేలా పని చేస్తామని ఈ సందర్భంగా శంకర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్రంలోని పలువురు బీసీ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.



## గొట్టిపాటి లక్ష్మికి బ్రహ్మరథం

**ప్రకాశం జిల్లా దర్శి, మహానాడు:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఆదివారం సాయంత్రం దర్శి పట్టణం 6వ వార్డులో పర్యటించారు. ముందుగా పొదిలి రోడ్డు అపార్ట్‌మెంట్ దగ్గర ఉన్న వెంకటేశ్వర స్వామి గుడిలో స్వామివారి ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### టీడీపీలో చేరిక

కురిచేడు: కురిచేడు మండలం పడమటి వీరాయపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు మేకల రాంబాబు ఆధ్వర్యంలో వైసీపీని వీడి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. చేరిన వారిలో మేకల రాంబాబు, ఏనుగంటి గోపి, శోభన్ బాబు, మాలెం వెంక టేశ్వర్లు, మేకల శీను, శీలం నాగేశ్వరరావు, మల్లెల మల్లికార్జునరావు, ఆకుమళ్ల మస్తాన్ తదిత రులు ఉన్నారు.




8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 22, ఏప్రిల్ 2024


## చదలవాడ అరవిందబాబుకు జైకొట్టిన ఆర్యవైశ్యులు

- ముక్తకంఠంతో మద్దతుగా నినాదాలు
- గోపిరెడ్డికి గుణపాఠం చెబుతామని వెల్లడి
- ఐదేళ్లుగా వ్యాపారాలపై వేధింపులు చేశారు
- జే ట్యాక్స్ బాదుడుకు నష్టాల్లో కూరుకుపోయామని ఆవేదన

**పల్నాడు జిల్లా నరసరావుపేట, మహానాడు:** నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబును గెలిపించుకుంటామని ఆర్యవైశ్యులంతా





ముక్త కంఠంతో నినదించారు. ఎన్నికల ప్రచారంలో వారంతా ఆయనకు మద్దతు తెలిపారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలోని వినాయక, వాసవీ టవర్స్, గుప్తా ప్యాలెస్ అపార్ట్‌మెంట్‌లలో చదలవాడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఘన స్వాగతం పలికారు. తమలో ఒకరిగా తోడుగా నిలిచిన అరవిందబాబుకు అండగా ఉంటామని తెలిపారు. ఆర్యవైశ్యులను వేధించి వ్యాపారాలు చేసుకోనివ్వకుండా అవస్థలు పెట్టిన గోపిరెడ్డికి గుణపాఠం చెబుతామని హితవుపలికారు. దశాబ్దాలుగా వ్యాపారాలు చేస్తున్నా ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులు గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జే ట్యాక్స్, గోపిరెడ్డి ట్యాక్స్ బాదుడుకు వ్యాపారాలు కుదేలయ్యాయని మండిపడ్డారు. బాదుడు లేని, బాసటగా నిలిచే కూటమిని అధికారంలోకి తెచ్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

### అచ్చయ్యపాలెంలో ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం అచ్చయ్య పాలెం గ్రామంలో కూటమి అభ్యర్థి చదలవాడ అరవింద్‌బాబు, ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరా యలు సతీమణి డాక్టర్ మేఘన పర్యటించారు. నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు.

## నందిగామ సమస్యలు పరిష్కరిస్తా..

- సూపర్ 6 పథకాలతో అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో కన్నా ఫణీంద్ర

**సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో టీడీపీ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు మద్దతుగా కన్నా ఫణీంద్ర సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు అవసరమైన షాదీఖానా నిర్మాణం, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, హఫీ సాబ్ రూము నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్ణ నాగరాజుకు ఉగాది ఉత్తమ జర్నలిస్టు అవార్డు

**నరసరావుపేట,మహానాడు:** సర్వజన మందిర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 2024 ఉగాది ఉత్తమ జర్నలిస్టు అవార్డులను ఆదివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య భవనంలో సర్వజన మందిర్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు లేగల సాయి శ్రీనివాస్ దంపతులు చేతులమీదుగా అందజేశారు. ఉత్తమ అవార్డు గ్రహీత స్వర్ణ నాగరాజును సన్మానించి అవార్డును ప్రదానం చేశారు.
















## బీ ఫారాలు అందుకున్న అభ్యర్థులు

**గుంటూరు, మహానాడు:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఆదివారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు, దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ, వినుకొండ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు, బాపట్ల అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్ బీ ఫారాలు అందుకున్నారు. అనంతరం వారితో ప్రమాణం చేయించారు.

## ప్రజల ఆస్తులను లాక్కోవడానికి జగన్ పన్నాగం

**కుటిల ఆలోచనలతో కొత్త విధానాలను తీసుకొస్తున్నాడు**

**ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి ఆస్తులు లాక్కోవడం పెద్ద విషయం కాదు**

**ప్రజలు లోతుగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పాలి**

**వ్యక్తిగత విషయాలపై నిత్యం మాట్లాడే మూరు?డు జగన్**

**నవరత్నాల అమలు అనేది బూటకపు ప్రచారం మాత్రమే**

**వైసీపీ... పందికొక్కుల గుంపు**

**సంక్షేమంతో కూడిన అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన**

**భీమవరం ప్రజలను గుండెల్లో పెట్టుకుంటాను**

**భీమవరం వారాహి విజయభేరీ యాత్రలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్**

**భీమవరం,మహానాడు:** 'జగన్ మెల్లగా ప్రజల ఆస్తులను లాక్కోవడానికి ప్లాన్ చేశాడు. ప్రజల ఆస్తి పత్రాలు జగన్ చేతిలో ఉండేలా స్కెచ్ వేశాడు. ప్రజలందరి ఆస్తి పత్రాలను ఇప్పటికే డిజిటలైజ్ చేశాడు. జగన్ తోపాటు అతడి అనుచరులు వాటిని ఆక్రమించడానికి, కొల్లగొట్టడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నాడు. మొదట మన ఆస్తి పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నాడు. తర్వాత సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకొని మురిసిపోయాడు. ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్న చట్టాలను ఉపయోగించుకొని డిజిటలైజేషన్ పేరుతో ప్రజల ఆస్తిలో పాగా వేయడానికి కుట్రలు చేస్తున్నాడ'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

ప్రభుత్వ భవనాలు, ఆస్తులను తాకట్టు పెట్టిన అప్పులు తెచ్చుకున్న జగన్‌కు ప్రజల ఆస్తులను బలవంతంగా లాక్కోవడం పెద్ద లెక్క కాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. జగన్ ను అతడి బృందాన్ని ఈ ఎన్నికల్లో తన్ని తగలేయకపోతే, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రజల పరిస్థితి అయిపోతుందని, తర్వాత మనల్ని ఎవరూ రక్షించలేరని హెచ్చరించారు. భీమవరంలో ఆదివారం నిర్వహించిన వారాహి విజయ భేరీ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నిజ జీవితంలో పవన్ కళ్యాణ్ దేశం, సమాజం కోసం చచ్చిపోవడానికి సిద్ధమైన వ్యక్తి. రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్న రోజు నుంచి



ఇప్పటి వరకు ఈ రోజు బతికితే చాలు అనుకునే బయటకు వస్తాను. ఇది హీరోయిజం కోసమో, మన్ననలు కోసమో చెప్పడం లేదు. ప్రజలందరి భవిష్యత్తు బాగుండాలంటే, అన్యాయం చేసే పాలకులపై ప్రాణాలకు తెగించే వ్యక్తి ఒకరు కావాలి. అది పవన్ కళ్యాణ్ అవుతాడు.

గ్రంధి శ్రీనివాస్... నీ బాస్ జగన్ కు చెప్పు. నీ దగ్గర ఉన్న గంజాయి, బ్లేడ్ బ్యాచ్ సైన్యంతో వస్తారో, లేదా పులివెందుల బాంబులు విసిరే ఫ్యాక్షన్ వ్యక్తులతో వస్తారో రండి. నేను ఒక్కడినే వస్తా. మీరు చెప్పిన ప్రాంతానికి వస్తా. యుద్ధం అంటే యుద్ధం చేద్దాం రండి. మీలాంటి ప్రజాస్వామ్య ద్రోహులను నేను క్షమించను. మీ దాష్టీకాలను ఉపేక్షించను. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తే ఎవరినైనా కాళ్లు, కీళ్లు విరిచేయడానికి సిద్ధంగా ఉంటాను.

ప్రజలందరికీ ఏదో మేలు చేస్తాడని 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను జనం జగన్ కు ఇస్తే ఏం మాట్లాడాలో కూడా తెలియకుండా అదుపు తప్పి మాట్లాడుతున్నాడు. నేను జగన్ తోపాటు అతడి కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నాను. నేను ఎప్పుడైనా మీ ఇంట్లోని వారి గురించి తప్పుగా మాట్లాడానా..? మీ ఇంట్లోని ఆడపడుచుల గురించి మాట్లాడానా..? మీరు మాత్రం మా ఇంట్లో వారి గురించి ఏమైనా మాట్లాడవచ్చా..? నోరు ఎలా ఉంది జగన్..? మీ సతీమణి భారతి గారిని పెళ్లాం అంటే నీకు ఫర్వాలేదా..? నీకు బాధ కలగదా..?

నువ్వు మాత్రం మా వ్యక్తిగత జీవితాలపై నోటికి ఏది వస్తే అది మాట్లాడతావు. నోటికి ఏ మాటొస్తే ఆ మాట వాడతావు. అసలు నీకు బుద్ధుందా..? నీవు ముఖ్యమంత్రివేనా..? ఎవరు వ్యక్తిగత జీవితంలో బాధలు, వెతలు ఉండవు. అందరి జీవితాలు సాఫీగా సాగిపోతాయా..! మా వ్యక్తిగత జీవితాల్లో సమస్యలు వస్తే అది రాజకీయానికి సంబంధం ఏంటి? నా నుంచి విడిపోయిన ఆడపడుచులను కూడా నువ్వు వదలకుండా తిడుతున్నావు. ముగ్గురు పెళ్లాలనే మూరు?డివి.. దిగజారి మాట్లాడే మూరు?డివి. జగన్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు.

### నీకు భయపడటానికి నేను రాజకీయాల్లోకి రాలేదు.

ప్రజలు కూడా జగన్ వాడుతున్న భాషపై ఆలోచించాలి. ఇలాంటి వారిని వదిలిస్తే తర్వాత ప్రజలను కూడా వదలడు. శ్రీమతి నారా భువనేశ్వరి గారిని, సొంత చెల్లెళ్లు శ్రీమతి షర్మిళ గారిని, డా.సునీత గారినే వదలకుండా ఇష్టానుసారం తిట్టించిన వ్యక్తి. రేపు జగన్ తోపాటు అతడి రౌడీ బ్యాచ్ కూడా మన ఇళ్ల మీద పడి ఇష్టానుసారం మాట్లాడితే, మన ఇంట్లో వారిపై దాడులు చేస్తే ఏమవుతుందో ఆలోచించండి. నాయకుడిని బట్టే కార్యకర్తలు తయారు అవుతారు. జగన్ ను చూసి అతడి కార్యకర్తలు కూడా మన ఇంట్లోని వారిని దుర్భాషలాడితే మనం తట్టుకోగలమా..? ఏమైనా చేస్తే ఏంటీ పరిస్థితి..? అనేది ఆలోచించండి.

### భీమవరం బాధ్యత నాది

జగన్ మాట్లాడితే నేను భీమవరం నుంచి పారిపోయానని ప్రచారం చేస్తున్నాడు. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఉంటారో ఎవరు పారిపోతారో చూపిస్తాను. ఎందరో మహనీయులు పుట్టిన భీమవరం నేలను గ్రంధి శ్రీనివాస్ అనే రౌడీ ఎమ్మెల్యే ఏలుతున్నాడు. నేను భీమవరం నుంచి పారిపోలేదు. భీమవరాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉన్నాను. బలమైన నాయకుడు అంజిబాబుకి అండగా నిలిచి, భీమవరంలో ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించే బాధ్యతను తీసుకొంటాను.

ఇక్కడే ఇళ్లు కట్టుకొని, అవసరం అయితే అంజిబాబుతో పాటు భీమవరం వాసుల సమస్యలు తీర్చేబాధ్యత తీసుకుంటాను. భీమవరం అనే అద్భుతమైన నగరానికి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లేకుండా చేసిన వ్యక్తి గ్రంధి శ్రీనివాస్. నీకు రోజులు దగ్గర పడ్డాయి. నీ రౌడీయిజం ఎక్కువ అయింది. గ్రంధి శ్రీనివాస్ చేస్తున్న ఆగడాలు, అనుచరులు చేస్తున్న పనులు ప్రజలకు నచ్చడం లేదు. వచ్చే ఎన్నికల్లో గ్రంధి శ్రీనుకి డిపాజిట్లు రాకుండా చేయడమే మనందరి లక్ష్యంగా పనిచేద్దాం. వైసిపి.. ఓ పందికొక్కుల గుంపు. వాటిని లాగి పడేయాలి.

### సంక్షేమంతో కూడిన అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా కూటమి పని చేస్తుంది. ఎన్నికల్లో ప్రతి వాగ్దానాన్ని, హామీని అమలు అయ్యేలా చూస్తాం. హామీలకు జవాబుదారీగా పనిచేస్తాం. నదుల అనుసంధానం ప్రక్రియకు శ్రీకారం చుట్టి, రాష్ట్రంలోని ప్రతి చేనుకూ నీరు అందేలా చూస్తాం. రాష్ట్రాన్ని మళ్లీ కళకళలాడే అన్నపూర్ణలా తయారు చేస్తాం. సముద్రంలోకి వృధాగా పోయే ప్రతి నీటి బొట్టు వాడుకుంటాం. పోలవరం తక్కువ సమయంలో పూర్తి చేస్తాం. యువతకు నైపుణ్యం కల్పించి ప్రతి చేతికి పని ఉండేలా చూస్తాం.

ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అందిస్తాం. అన్నా క్యాంటీన్లతోపాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను తీసుకొస్తాం. జగన్ లా నేను మూడో తరం రాజకీయ నాయకుడ్ని కాదు.. మొదటితరం నాయకుడిని. జగన్ మాదిరి వేల కోట్లు ఉన్న జీవితం నాది కాదు. సగటు మధ్య తరగతి మనుషుల ఆలోచనలున్న వాడిని. కచ్చితంగా సగటు మనుషుల వేదనలు మనసుతో విని వాటిని పరిష్కరిస్తాను.

కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే భీమవరం డంపింగ్ యార్డు సమస్యను మొదట తీరుస్తాం.

చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా దాన్ని శుద్ధి చేసేలా చూస్తాం. అలాగే నియోజకవర్గంలో అసంతృప్తిగా ఉన్న బ్రిడ్జిలు, రింగు రోడ్డు, సాగునీటి కాలువలకు మరమ్మతులు, రోడ్లు నిర్మాణం చేసే బాధ్యత తీసుకుంటాం. వీరవాసరం తాగునీటి కష్టాలు అలాగే ఉండిపోయాయి. 3 వేల టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఆక్వా యూనివర్సిటీ ఊసే లేదు. నిరుద్యోగ యువతను మోసం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి పారిపోయిన వ్యక్తి జగన్. భీమవరం అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తానని హామి ఇస్తున్నాను.

కొత్త కూటమి ప్రభుత్వంలో ఏ పథకాన్ని తీసేయం. యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత కల్పిస్తాం. అసెంబ్లీలో సీపీఎస్ పై చర్చ నేనే మొదలుపెట్టిస్తాను. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై పరిష్కారం చూపిస్తాం. బూతుల రాజకీయం కాకుండా బాధ్యత రాజకీయ ఆంధ్రప్రదేశ్ లో ఇక మొదలుకాబోతోంది" అన్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144